వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 15, జనవరి 2024 | 16 పేజీలు




## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు
# తెలిపిన కొండా సురేఖ

కొండా సురేఖ


16 పేజీలో

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*
సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో ప్రశాంతతను, వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తూ దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు పల్లె జీవితానికి పట్టుకొమ్మలా నిలిచే పండుగ సంక్రాంతి అని మంత్రి అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని తెలుగు ప్రజలంతా సుఖ శాంతులతో జీవించాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు చాన్నాళ్ల తర్వాత స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు వచ్చాయని రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చిన తర్వాత మొదటి సంక్రాంతి..

# సంక్రాంతి శోభ



- పరుచుకున్న ముగ్గులు
- కొలువుదీరిన గొబ్బెమ్మలు
- నింగికెగిరిన పతంగులు
- ఘుమఘుమలాడుతున్న పిండి వంటలు
- ఘనంగా భోగి.. నేడు సంక్రాంతి..రేపు కనుము
- పండుగ సందడి షురూ

### నేడే సంక్రాంతి

సాంప్రదా యానికి అర్థం చెప్పే పండుగ.. తెలుగు వారికి పెద్ద పండుగ.. ఎక్కడున్నా అందరూ ఒక్క చొటికి చేరి చేసుకునే పండుగా సంక్రాంతి.. సంక్రాంతి పండుగ సందడిని తేస్తూ అంబరాన్నంటే విధంగా సంబరాలు చేసుకోమని చెప్పే పండుగ సంక్రాంతి. గాలి పటాలతో కేరింతలు కొడుతూ సందడి చేసి పల్లెలు.. నోరూరించే కమ్మని అరిసెలు, అప్పాలు చేస్లే అమ్మలు,, రంగు రంగుల ముగ్గులు వేస్తు గోబ్బెమ్మలను పెట్టి ఆడిపాడే ఇడ పడుచులు, దాన్యపు రాశులతో తమ పంట పండిందని సంతోషించే రైతులు.. ఇలా మన సంక్రాంతి పండగ గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే. మూడు రోజుల పాటు ముచ్చటగా సందడిగా జరుపుకునే పండుగ..తీపితో మొదలై అన్ని రకాల పంటలు చేసుకుంటారు. పిండి వంటలకు

వివరాలు 2లో..

*ప్రభాతవార్త, వరంగల్ :*
సకల శుభాలను ఇచ్చే సంక్రాంతి పండుగ సందడిని నింపుకున్నది. ఇళ్ల ముంగిళ్ల ఎదుట రంగు రంగు రంగవల్లులు కొలువు పరుచుకున్నాయి. ఆ ముగ్గుల మధ్య కొబ్బెమ్మలు కొలువు దీరాయి. పిండి వంటలు ఘుభాలించాయి. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు నింగికెరిగిన పంతంగులు, కొత్త అల్లుళ్ల రాకతో తెలుగు లోగిలన్నీ సంక్రాంతి శోభ సంతరించుకున్నాయి. పల్లెలు పట్టణాలు సంక్రాంతి సంబురాలతో ఊగిపోతున్నాయి, ఆదివారం భోగి పండుగను ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు భోగి మంటలతో చలికాచుకున్నారు. ఇళ్ల ఎదుట మహిళలు అందమైన ముగ్గులు వేశారు. చిన్నారుల తలపై రేగి పండ్లు, చిల్లర నాణాలతో పోసి దీవించారు.

**సకినాల సందడి..**
సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇంటా తప్పకుండా సకినాలు, నువ్వుల లడ్డూలు, అప్పాలు, అరిసెల లాంటివి చేస్తారు. నోట్లో వేసుకుంటే కరిగిపోయే ఈ పండి వంటలను ఆరగించడం

# శివమెత్తిన.. మల్లన్న క్షేత్రం



- పోటెత్తిన భక్తజనం...
- జోరందుకున్న ఐలోని జాతర
- పసుపుమయమైన ఆలయ ప్రాంగణం
- స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు
- ఘనంగా భోగి ఉత్సవాలు
- నేడు మకర సంక్రాంతితో వేలాదిగా తరలిరానున్న భక్తులు

16లో..

*ఐనవోలు,జనవరి 14,ప్రభాతవార్త*
తెలంగాణలో జానపదుల జాతరగా పేరుగాంచిన ఐనవోలు శ్రీమల్లికార్జున స్వామి జాతర జోరందుకుంది. భోగి పర్వదినాన్ని పురస్క రించుకొని ఆదివారం ప్రత్యేక పూజలుజరగగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తజనంతో కిక్కిరిసింది. ఐలోని మల్లన్న దండాలో మమ్మేలు మా స్వామి సల్లంగా సూడు కోరిన కోర్కెలు తీరితే కోడెను కడుతాం గండాలు తీరితే గండా దీపం పెడుతాం..పంటలు పండితే పట్నాలు వేస్తాం పిల్ల జెల్లా సల్లంగుంటే శేవలు తీస్తాం.. అంటు భక్తకోటి ప్రణమిల్లు తున్నది. ఆలయ పరిసరాలలో శివనామ

# మేడారం పనులు అందుబాటులో తేవాలి

8 పేజీలో...

- ముమ్మరంగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు, వైద్యం అందుబాటులోకి వచ్చింది
- ఆర్టీసీ బస్సు సర్వీసులను ఇంకా పెంచాలని ఆదేశం
- ఐటిడిఏ పీవో అంకిత్ ఆయా శాఖల అధికారులతో సమీక్ష



# చిట్టీల పేరుతో కార్పొరేటర్.... ఘరానా మోసం

2 లో..



- బాధితుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ అరెస్ట్ రిమాండ్
- నిందితుని నుంచి ఒక కోటి పదిహేను లక్షలు స్వాధీనం

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*
గ్రేటర్ వరంగల్ మహా నగరం 26వ డివిజన్ కార్పొ రేటర్ బాలిన సురేష్ 10 సంవత్స రాలుగా కమిట్మెంట్ చిట్టీలను

# సంక్రాంతి శోభ

**మొదటి పేజి తరువాయి :**

ప్రభాతవార్త, వరంగల్ :

అరిసెల లాంటివి చేస్తారు. నోట్లో వేసుకుంటే కరిగిపోయే ఈ పండి వంటలను ఆరగించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

**సొంతూళ్లకు పయనం**

ఉద్యోగాలు, చదువులు, వ్యాపారుల రీత్యా పల్లెల నుంచి పట్నాలు స్థిరపడ్డవారంతా ఈ పండక్కి తమ సొంతూళ్లకు తప్పకుండా వస్తారు. నిత్యం హడావుడిగా ఏంటే జీవితంలో సంక్రాంతి పండుగ కాస్త ఉల్లాసాన్ని ఇస్తుంది.

**నేడే సంక్రాంతి**

సాంప్ర దాయానికి అర్థం చెప్పే పండుగ..



తెలుగు వారికి పెద్ద పండుగ.. ఎక్కడున్నా అందరూ ఒక్క చోటికి చేరి చేసుకునే పండుగా సంక్రాంతి.. సంక్రాంతి పండుగ సందడిని తేస్తూ అంబ రాన్నంటే విధంగా సంబరాలు చేసుకోమని చెప్పే పండుగ సంక్రాంతి. గాలి పటాలతో కేరింతలు కొడుతూ సందడి చేసి పల్లెలు.. నోరూరించే కమ్మని అరిసెలు, అప్పాలు చేస్తే అమ్మలు,, రంగు రంగుల ముగ్గులు వేస్తు గొబ్బె మ్మలను పెట్టి ఆడిపాడే ఇడపడుచులు, దాన్యపు రాశులతో తమ పంట పండిందని సంతోషించే రైతులు..ఇలా మన సంక్రాంతి పండగ గొప్ప తనం ఎంత చెప్పినా తక్కువే. మూడు రోజుల పాటు ముచ్చటగా సందడిగా జరుపుకునే పండుగ..తీపితో మొదలై అన్ని రకాల పంటలు చేసు కుంటారు. పిండి వంటలకు ప్రత్యేకత సంక్రాంతి. పితృదేవతలను తలచుకున్న రోజు కావడంతో ఈ రోజు పండుగ సందడిగా పండుగ చేసుకుంటారు.

**మూడో రోజు కనుమ..**

సంక్రాంతి పర్వదినం మూడో రోజు కనుమ పండుగ నిర్వహిస్తారు. ఈ రోజు పశువులను పూజించడం ఈ పండుగ ప్రధాన ఉద్దేశం. తెలుగు వారు పంట తర్వాత గోవులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. అందుకే గోవులను పూజించుకోవడం ద్వారా వారికి క్షేమం కలుగుతుందని నమ్మకం.

# చిట్టీల పేరుతో కార్పొరేటర్ ఘరానా మోసం

**మొదటి పేజి తరువాయి :**

నడుపుతున్నాడు. ఈ క్రమంలోనే గత నాలుగు సంవత్సరాలుగా నిందితుడు తన చిట్టి సభ్యుల దగ్గర వసూలు చేసిన చిట్టీ డబ్బులను గత వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తాను కార్పొరేటర్‌గా పోటీ చేసినపుడు అతని సొంత అవసరాలకు అతను రాజకీయంగా ఎదగడానికి, తన సొంతఇంటిని కట్టుకోవడానికి ఖర్చు చేశాడు. కమిట్మెంట్ చిట్టిలు ఎత్తుకున్న వారికి డబ్బులు ఇవ్వకుండా కాలం గడుపుతూ వచ్చాడు. చిట్టీలు వేసిన బాధితులు నుంచి ఒత్తిడి ఎక్కువ అయ్యే సరికి చేసేది ఏమీ లేక చివరికి సదరు కార్పొరేటర్ సురేష్ తన ఇల్లు అమ్మకానికి పెట్టానని అది అమ్ముడు పోగానే చెల్లిస్తానని బాధితులకు మాయమాటలు చెబుతూ వచ్చాడు. కొంతకాలం తర్వాత ఇల్లు అమ్మిన డబ్బుల్లోంచి కొంత డబ్బును ఇంటిపై ఉన్న లోన్ చెల్లించి కొంత డబ్బును బాధితులకు ఇచ్చే ఉద్దేశంతో ఆ డబ్బులు బాధితులకు ఒక లక్షకు 25 వేలు ఇచ్చి సెటిల్‌మెంట్ చేయాలని కార్పొరేటర్ బాలిన సురేష్ ఓ న్యాయవాదితో కలిసి ఒప్పందం చేసుకున్నట్టు సమాచారం. ఇది కాస్తా బయట పడే సరికి ఒప్పందం నచ్చక కొందరు డబ్బులు తమకు ఇవ్వలేదని బాధితుల్లో కొందరు ఇటీవల





పోలీసులను ఆశ్రయించారు. ఇందులో భాగంగానే వరంగల్, హన్మకొండకు చెందిన సుమారు 100 మంది సభ్యుల నుంచి సుమారు 6 కోట్ల రూపాయలు వసూలు చేసి సభ్యులను చిట్టి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన విషయంలో ఈ నెల 10న వరంగల్ మున్సిపల్ 26వ డివిజన్ కార్పొరేటర్ బాలిన సురేష్‌పై గాలిపల్లి శ్రవణ్ కుమార్, తైలం గౌతమ్ సాగర్ అనే ఇద్దరు వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగానే ఇంతేజార్గంజ్ పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన ఇంతేజార్గంజ్ పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఎల్.పవన్ కుమార్ తన బృందంతో ఈనెల 13న బాలిన సురేష్‌ను తిలక్ రోడ్డులో తను కిరాయికి ఉంటున్న ఇంటి వద్ద అరెస్ట్ చేసి నిందితుని నుంచి రూ.ఒక కోటి 15 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు చెప్పిన కథనం ప్రకారం అతను పది సంవత్సరాల క్రితం నుంచి ఒక లక్ష, రెండు లక్షలు, ఐదు లక్షలు చిట్టీలతో పాటు 10 లక్షలు వాల్యూ గల కమిట్మెంట్ చిట్టీలు నడుపుతూ చాలామంది దగ్గర నమ్మకాన్ని సంపాదించానని చిట్టి ఎత్తిన వారికి తిరిగి డబ్బులు ఇచ్చే క్రమంలో అది సాధ్యం కాకపోవడం వల్లనే ఎవరికి తెలియకుండా తన ఇంటిని అమ్మి ఆ డబ్బులతో తన ఇంటిలోన్ పెట్టుకున్నానని పోలీసులకు తెలిపారు. అరెస్ట్ చేసిన తదనంతరం పోలీసులు నిందితుడిని రిమాండ్ కోసం కోర్టులో హాజరు పరిచారు.

**ప్రజలు చిట్టిల పేరుతో మోసపోకండి**
**ఇన్స్‌పెక్టర్ ఎల్.పవన్ కుమార్**

ప్రజలు కష్టపడి చెమటోడ్చి సంపాదించిన ఆదాయాన్ని ఎక్కువ వడ్డీలకు ఆశపడి మోసపో వద్దని చిట్టీలు డిపాజిట్ల పేరుతో పెట్టుబడి పెట్టే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచించాలని ఇంకా ఈ నిందితుని బాధితులు ఎవరైనా ఉంటే నిర్భయంగా మమ్మల్ని సంప్రదించ వచ్చునని ఇంతేజార్గంజ్ ఎస్ఐ ఎల్.పవన్ కుమార్ తెలిపారు.

# డివైఎఫ్ఐ, ఐద్వాల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల సంబరాలు

మునగాల, జనవరి 14 ప్రభాతవార్త

ముగ్గులు సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని, మహిళలు వేసే రంగుల రంగవల్లి తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ఆనందదాయకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలకోవ గ్రామంలో దసరా, బతుకమ్మ ఉత్సవాలు, సంక్రాంతి సందర్భంగా



ముగ్గుల పోటీలను జరపడం గ్రామంలో ఆనవాయితీగా ఎంతో ఉత్సాహంగా జరుపుతారన్నారు. మన సంస్కృతి ఉట్టిపడే విధంగా 750 మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొని జయప్రదం చేసినందుకు రాష్ట్ర మహిళా సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు అనంతు గురవయ్య, ఎస్‌కె సైదా, మండవ వెంకటాద్రి, కుంభజడ వెంకటకోటమ్మ, కొంపెల్లి లింగయ్య, సురభి వెంకటనారాయణ, పాతకొట్ల లింగయ్య, మండవ వెంకటరావమ్మ, సురభి రేణుక, కందిబండ రమాదేవి, మండవ పార్వతమ్మ, బెల్లంకొండ మండవ లింగయ్య, మహిళా సంఘం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ గ్రామశాఖ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ నాయకుల విగ్రహాలకు పాలాభిషేకం

అనంతగిరి, జనవరి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు సహకారంతో జాతీయ నాయకులైన మహాత్మ గాంధీ, బాబూ జగ్జీవన్‌రామ్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు ఆదివారం పాలాభిషేకం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ నాయకుల త్యాగాలతోనే దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సిద్ధించి బానిస సంకెళ్ల నుండి విముక్తి లభించిందన్నారు. నేడు స్వేచ్ఛాయుత సమాజంలో జీవిసు_న్నామంటే ఆనాటి జాతీయ నాయకుల పట్టుదల, త్యాగమే కారణమని కొనియాడారు. జాతీయ నాయకుల విగ్రహాలకు పాలాభిషేకంతో పాటు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్రా రజిత, కుటుంబరావు, వల్లభనేని బ్రహ్మం, కొల్లు సుబ్బారావు, చిప్పల రాంబాబు, సాంబశివరావు, రామ్మూర్తి, సైదులు, వీరబాబు, గంటా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం జాగ్రత్త...

## -మాజీ సర్పంచ్ సోలంకిని కలిసిన ఎంపీ బండి సంజయ్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండలంఓలని దామెర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సోలంకి రాజేశ్వరరావు బీజేపీ పార్టీలో క్రియాశీలక సభ్యుడుగా ఉండి గ్రామ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న క్రమంలో ఆయన పక్షవాతానికి గురికాగా ఆదివారం బీజేపీ రథసారథి తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు కుడితాడు చిరంజీవితో పాటు ముఖ్య కార్యకర్తలు వచ్చి సోలంకి రాజేశ్వరరావు ఆరోగ్యము గురించి తెలుసుకున్నారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు తెలిపి ఆయనతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్, మండల నాయకులు వెంకటరమణ, బీజేపీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు

## రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదివారం హన్మకొండలోని తన స్వగృహంలోని భోగి, మకర సంక్రాంతి సందర్భంగా స్వయంగా ముగ్గులో వేసి సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను చాటారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు సిరి సంపదలతో విలసిల్లాలని అన్నారు. కలర్స్ అంటేనే నలుపు, తెలుపు, ఎరుపు అన్ని కలిస్తేనే రంగులు అని, ప్రజల జీవితాల్లో కష్ట సుఖాలు పౌర్ణమి అమావాస్యలాంటివి అన్నారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛ సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

## ఘనంగా భోగి పండుగ వేడుకలు

నడిగూడెం, జనవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో భోగి పండుగ వేడుకలు ఘనంగా వైభవోపేతంగా జరుపుకున్నారు. వైష్ణవ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గోదాదేవి పెద్ద పెద్ద ముగ్గులను వేసి గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. వీధులన్నీ తెలుపుకున్నారు. పిల్లలకు భోగి పళ్లు పోశారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం

అనంతగిరి, జనవరి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలోని రామాలయంలో గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భోగి పండుగను పురస్కరించుకుని గోదాదేవి రంగనాథస్వాముల కళ్యాణాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీని అని పురోహితులు సూర్యనారాయణ శర్మ భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చుండూరు మురళి రాణి, దాములూరి సత్యనారాయణ పార్వతి, పగిడి రామారావు, కొల్లు రంగారావు, శైలజ, రాధిక, ధనలక్ష్మి, రజని, భారతమ్మ, పగిడి లక్ష్మి, కొల్లు బేబి సంధ్య, అనసూర్యమ్మ, కల్పన, స్వరూప, నాగమ్మ, శశిరేఖ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులంటే ఆమడ దూరం..!

**- మాజీ ఎమ్మెల్యేపై ఎంపిపి చురకలు**

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి పనుల విషయంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆమడ దూరంలో ఉన్నారని, పదేళ్ల కాలంలో దళితబదుకు బలహీన వర్గాల వారిని పట్టించుకో లేదని ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత విమర్శిం చారు. ఆ ధర్మారెడ్డి నియోజకవర్గానికి 300 ఇండ్లు, గృహలక్ష్మి లబ్ధిదారులకు అందించాలని గొప్పలు చెబుతున్నారని, ఎక్కడ ప్రభుత్వ భూములున్నాయని అడిగితే దేశంలో అందరికంటే ముందుటాడని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఇండ్లు రావని చెప్పిన అతను ఇండ్లు పీకి పందిరి వేసుకునే దుర్భర స్థితిని ప్రజలకు మిగిల్చాడని దుయ్యబట్టారు. 1100ల కుటుంబాలకు చెందిన దళితులను మోసం చేశాడన్నారు. అధికారంలో ఉన్న సమయంలో అణగారిన వర్గాలకు చెందిన వారు, దళితులలో మృతిచెందిన వారి కుటుంబాలను పరామర్శించి రూ. 10 కూడా



సహాయం చేయలేదని తెలిపారు. మండలంలోని హైబోతుపల్లి సర్పంచ్ కంచె కుమారస్వామి చినపోతే కుటుంబాన్ని ఆదుకున్న దాఖలాలు లేవని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ నాయకులకు ధర్మారెడ్డి ద్రోహి అని కితాబునిచ్చారు. రాభోయే పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి వస్తే నియోజకవర్గ ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పరకాల మండల ప్రజలకు, వివిధ వర్గాలకు చెందిన వారికి స్వర్ణలత సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# నర్సంపేట గ్రీన్ రిసార్ట్‌లో ఘనంగా కైట్ ఫెస్టివల్



**నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త**

నర్సంపేట గ్రీన్ రిసార్ట్‌లో కైట్ ఫెస్టివల్ ఎంతో ఘనంగా నిర్వహించారు నిర్వాహకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కైట్ ఫెస్టివల్‌కు ముఖ్య అతిథిగా ప్రముఖ నటి మాధవిలతతో పాటు కమెడియన్ నటి గీతసింగ్ పాల్గొన్నారు. పిల్లలతో కలిసి కైట్ ఎగురవేసి భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రిసార్ట్ వారు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ పాల్గొని ఫుడ్ టేసస్ట చేశారు. ఈ సందర్భంగా నటి మాధవిలత మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ఇలాంటి రిసార్ట్ ఉండడం ఎంతో ఆనందంగా ఉందని, మధ్యతరగతి వారికి అందుబాటులో అన్ని రకల సదుపాయాన్ని కల్పించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ రిసార్ట్స్ నిర్వాహకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, డా.విద్య, మేనేజర్ శ్రీకాంత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సంక్రాంతికి మద్యం ఆఫర్

**-బాటిల్‌కు రూ.100- 300 వరకు డిస్కౌంట్!**

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల పట్టణలోని ఒక మద్యం షాపు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బంపర్ ఆఫర్ ఇచ్చింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజుల పాటు ఆఫర్ ఉంటుందని షాపు ముందు ఫ్లెక్సీని ఏర్పాటు చేసి పరకాల- వెల్లంపల్లి రహదారిలో ఉన్న ఆ వైన్ షాపు వివిధ రకాల బ్రాండ్‌లకు ఫుల్‌బాటిల్‌కు రూ.100, రూ.200, రూ.300 డిస్కౌంట్ ఆఫర్ ప్రకటించడంతో మద్యం ప్రియులు ఆ దిశగా ప్రయనిస్తున్నారు.

# కేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



**పర్వతగిరి, జనవరి 14, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి కె.ఆర్ ఫౌండేషన్ అధినేత కే.ఆర్ సౌమ్యదిలీప్‌రాజ్ ముఖ్య అతిథిగా హాజరై ముగ్గులపోటీలో గెలుపొందిన సమధ్య, రేణుకలను ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, పర్వతగిరి ఎంపిటీసి బొట్ల మహేంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు నీరటి ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ నాయయకులు పిట్టల లోకేష్, గొడుగు వినయ్, పిట్టల గణేష్, చీకటి రాజేష్, బొట్ల శ్రావణ్, నీరటి అజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్లు అరెస్టు

**ఇనుగుర్తి,జనవరి 14, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై వంశీధర్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ....పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సంబందిత స్థావరాలపై దాడి చేసి పాల సంపత్,బూర వెంకన్న,నాగేల్లి సురేష్,తమలపల్లి యాకయ్యలను పట్టుకుని,వారి వద్ద ఉన్న రూ.25వేల నగదు,2 సెల్ ఫోన్లను స్వాధీనం కున్నామని,మరో ఇద్దరు పరారిలో ఉన్నట్లు తెలిపారు.

# కల్వలలో ముగిసిన షటిల్ పోటీలు

**కేసముద్రంరూరల్,జనవరి14,ప్రభాతవార్త**

మండలంలోని కల్వలలో సెవెన్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహించినగ్రామస్థాయి షటిల్ డబుల్స్ పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి బొగ్గుల రాజేష్,గండి సాయిచందల్‌లు గెలుపొందగా, ద్వితీయస్థానంలో కేశవపటేల్,మార్గం ముఖేష్‌లు గెచ్చుకున్నారు.వీరికి బొగ్గుల నాగయ్య నగదు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవేందర్, శ్రీను, విక్రం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భోగి పళ్లు సందడి



**పరకాల- ప్రభాతవార్త:**

భోగి పండుగ సందర్భంగా ఆదివారంఒ గ్రామ గ్రామాన చిన్నారులకు భోగి పళ్లు పోయడం సందడిగా కనిపించింది. భోగి పళ్లు పోయడం వలన పిల్లలపై ఉన్న చెడు దృష్టి తొలగిపోతుంది. తలపై భాగంలో బ్రహ్మరథం ఉంటుంది. భోగి పళ్లను పోసి దానిని ప్రేరేపితం చేస్తే పిల్లల్లో జ్ఞానం పెరుగుతుంది. రేగిపండ్లను బదరిఫలం అని కూడా పిలుస్తారు. శివున్ని ప్రసన్నం చేసుకోవడానికి నరనారాయణులు బదరికావనంలో ఘోరతపస్సు చేశారట. ఆ సమయంలో దేవతలు వారి తలల మీద బదరి ఫలాలను కురిస్తారని తెలిపారు. ఆనాటి సంఘటనను ప్రతీతి. భోగి ముగిసాక సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంకు మరుగుతారు. ఆరోజే మకరరాశిలోకి అడుగు పెడతారు. సంక్రాంతి సూర్యుడు పండుగ కాబట్టి సూర్యున్ని పోలిన గుండ్రని రూపం ఎర్రటి రంగు కారణంగా దీనికి ఆర్కఫలం అని పేరు వచ్చింది. సూర్య భగవానుడి ఆశిస్సులు పిల్లవానికి లభించేలా సూచనగా ఈ భోగి పళ్లను పోస్తారు. కౌమార్యంలోకి అడుగు పెట్టడానికి ముందే అంటే 12 ఏళ్లలోపు చిన్నారుల తలపై భోగి పండ్లను పోస్తారు. పరకాల పట్టణంలోని చిన్నారులకు భోగి పళ్లు పోసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అలాగే గ్రామ గ్రామాన చిన్నారులకు భోగి పళ్లు తలపై ఉంచి భోగి స్నానం చేయించి హారతి ఇవ్వడం కన్పించింది.

# క్రిస్టియన్ క్యాలండర్ల పంపిణీ



**కేసముద్రం, జనవరి 14, ప్రభాతవార్త**

కేసముద్రంకు చెందిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరానికి గాను రూపొందించిన క్రిస్టియన్ క్యాలండర్లను ఆదివారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈమేరకు కేసముద్రంలోని లక్ష్మీసాయి గార్డెన్స్‌లో ఈ క్యాలండర్లను ఆవిష్కరించిన అనంతరం ఫౌండేషన్ అధినేత, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ నూతన సంవత్సర క్యాలండర్లను క్రైస్తవ కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ కుటుంబాలకు ఎలాంటి సమస్యలున్నా వాటి పరిష్కారానికి తాను కృషి చేస్తానన్నారు. పాస్టర్ ఫెలోషిప్ జిల్లా, మండల అధ్యక్షులు పిల్లి కుమారస్వామి, అప్పాల పేతురు మాట్లాడుతూ సమ్మిగౌడ్ క్రైస్త ఈ కార్యక్రమంలో జోసెఫ్ సురేష్, ప్రభుజీవన్, ఇశాయేలు, వివిధ గ్రామాల పాస్టర్లు, క్రిస్టియన్ ఫెలోషిప్ యూత్ మండల అధ్యక్షుడు వెంకటకన్నా తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి



**చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త**

అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారు రామ్‌సింగ్ తండాలో నెలకొంది. తండాకు చెందిన భూక్య రామ్‌సింగ్ అనే సీనియర్ నాయకుడు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో ఆరోగ్యం విషమించి శనివారం రాత్రి మృతిచెందాడన్నారు. రామ్‌సింగ్ మృతితో తండాలో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ మృతదేహంపై పూలమాల వేసి రామ్‌సింగ్ సేవలను కొనియాడారు. వీరి వెంట తూటి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులువేరు రాజేందర్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, కుండెబోయిన కుమారస్వామి, సంపత్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీరన్ననాయక్, సాదు మధుసూధన్‌రెడ్డి, బోనగిరి సారయ్య, లావుడ్య వెంకన్న, పెద్దమ్మల రాజేందర్, ముత్యం భద్రయ్య తదితరులు ఉన్నారు.

0402 రైటప్: చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న యువకులు

# జోడో యాత్ర విజయవంతానికి ఆలయంలో పూజలు

**చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో న్యాయ్ యాత్ర విజయవంతం కావాలంటూ మండలంలోని లింగగిరి గ్రామంలో కార్యకర్తలు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండో విడత జోడో యాత్ర చేపట్టిన నేపథ్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతర వద్ద పూజలు చేశారు. అంతేగాక యువ నాయకులు సప్పిడి నరేష్ ఆలయం క్రింది మెట్టు నుండి గుట్టపై ఉన్న ధ్వజ స్థంబం వరకు కొరివి దండాలు తీసి ప్రత్యేక మొక్కులు నిర్వహించారు. ఇందుకు ఆ పార్టీ శ్రేణులు తరలివచ్చి నరేష్‌ను అభినందించి రాహుల్‌గాంధీ ఆకాంక్ష నెరవేరాలంటూ వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చిందం కుమార్, ఒరుగంటి ప్రభాకర్‌రావు, సల్మాన్, సప్పిడి సాగర్, అనుముల సుధాకర్, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి



*జమ్మికుంట, ప్రభాత వార్త:*

సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోన్ యాప్స్‌తో జాగ్రత్తగా ఉండాలని హుజురాబాద్ ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. ఆదివారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐ బర్పాటి రమేష్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.... చదువుకున్న, నిరుద్యోగ అమాయక యువకులే లక్ష్యంగా కొంతమంది కేటుగాళ్ళు ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని వీరి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. దీంతో అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు మనం చూస్తున్నామని, అలాంటి దుస్థితి మనకు రాకుండా ఉండాలంటే జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత వరకు ఎలాంటి యాప్స్ ను దూరంగా ఉంచాలని ఆయన ప్రజలకు సూచించారు. ఇందుకు ఉదాహరణగా గత పది రోజుల క్రితం జమ్మికుంట మున్సిపాలిటీ కి చెందిన ఒక వ్యక్తి తనకు ఒక లక్ష రూపాయలు అవసరమున్నదని ఫేస్‌బుక్ ఓపెన్ చేసి లోన్ ఆప్స్ ను సంప్రదించి లక్ష రూపాయలు రుణం కావాలని, తన సమాచారాన్ని వారికి ఇవ్వగా ఇండియా బుల్స్ అనే ఒక ఫైనాన్స్ కంపెనీ పేరుతో అతనికి ఒక లోన్ సాంక్షన్ లేటర్ ను పంపించి మీకు లోన్ మంజూరు అయిందని, అతనికి కంగ్రాజులేషన్స్ తెలుపుతూ ఒక లెటర్ ని పంపారని అది నమ్మిన బాధితుడు వారు అడిగిన విధంగా పలు విడతలుగా ఒక లక్ష 23వేల 323 రూపాయలను వారికి వివిధ బ్యాంకుల్లో డిపాజిట్స్ చేసినట్లు ఆయన తెలిపారు. లోన్ కావాలంటే ఇన్సూరెన్స్ కట్టాలి, జీఎస్‌టి కట్టాలి, ఆర్‌బిఐ జీఎస్‌టి కట్టాలి అంటూ వివిధ బ్యాంక్‌ల్లో అతని చేత డబ్బులు కట్టించుకుని చివరకు మోసం చేయడంతో బాధితుడు లబోదిబో అంటూ పోలీసులను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. చదువుకున్న విద్యావేత్తలు కూడా సైబర్ నేరాలకు బలవుతున్నారని ఇక సామాన్య ప్రజలు పరిస్థితి చెప్పనవసరం లేదని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే ఎలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరికి కూడా ముందుగా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, మీకు రుణం కావాలంటే మీ స్థానిక బ్యాంక్‌లో సంప్రదించి తీసుకోవాలని, ఇలాంటి గుర్తింపు లేని సంస్థల ద్వారా లోన్లు ఇస్తానంటే నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు బలై డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా గోదాదేవి రంగనాయక కళ్యాణ మహోత్సవం



**కాళేశ్వరం, జనవరి 14, ప్రభాతవార్త**

శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారి అనుబంధ ఆలయమైన శ్రీ రామాలయంలో భోగి పండుగను పురస్కరించుకొని ముక్తీశ్వర ఆలయ ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ రామాలయ అర్చకులు రామాచారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం శ్రీ గోదాదేవి రంగనాయక స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందేశారు. కళ్యాణ మహోత్సవంనకు విచ్చేసిన భక్తులకు మంచిర్యాల జిల్లాకు చెందిన నీల్వాయి గ్రామ సర్పంచ్ గాలి సుమలత-మధు దంపతులు పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెంట్ బుర్రి శ్రీనివాస్, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, ఆలయ ధర్మకర్తలు కామిడి రాంరెడ్డి, శ్యాంసుందర్, ఆరేల్లి సత్యనారాయణ గౌడ్, కుంభం పద్మ, కాళేశ్వరం గ్రామస్థులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.


## కాకర్లపల్లిలో పెద్దమ్మ తల్లి బోనాలు



*మంథని రూరల్ - ప్రభాతవార్త*

మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో యాదవ కులస్థుల ఆధ్వర్యంలో ఆదివారం పెద్దమ్మతల్లి బోనాలు మహిళలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఒగు ్గ కళాకారులు డోలు చప్పుళ్లతో ఇంటింటికి మహిళలు బోనాలు ఎత్తుకుని శివసత్తులతో పెద్దమ్మతల్లి గుడికి చేరుకుని గుడి చుట్టు ప్రదిక్షణలు చేస్తూ గుడిముందు ఒగ్గు కళాకారులతో పట్నాలు వేసి బోనాలు చెల్లించారు. అనంతరం పెద్దమ్మతల్లికి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కన్నెబో యిన కుమారస్వామి, కన్నబోయిన ఓదెలు, కన్నెబోయిన కొమురయ్య, మాదరబోయిన వెంకటేష్, కత్తయ్య,, గట్టయ్య, రాజయ్య, సదానందంతో పాటు యాదవ కులస్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు బిక్ష



*మంథని - ప్రభాతవార్త*

అయ్యప్ప భక్తులు మండల దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకుని శబరిమలైకి వెళ్లే స్వాములకు ఆదివారం డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బిక్ష ఏర్పాటు చేశారు. దేవాలయంలో కొద్దిసేపు భజన చేసిన అనంతరం అయ్యప్ప స్వాములకు బిక్ష ఏరా ్పటుచేశారు. అయ్యప్ప స్వాము లకు బిక్ష ఏర్పాటు చేసినందుకు సతీష్ దంపతులకు అయ్యప్ప స్వాములు గురుస్వామి భ ద్రయ్య, రాజేషం శాలువకప్పి సన్మానించారు.

## పెద్దమ్మ తల్లి మొక్కులు చెల్లించుకున్న నాయకులు

*మంథని - ప్రబాతవార్త*



మంథని మండలం కాకర్ల పల్లి గ్రామంలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పెద్దమ్మతల్లి బోనాల్లో కాంగ్రెస్ నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దయతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, సోషల్‌మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్, నాయకులు మాచిడి రాము, కన్నెబోయిన ఓదెలు, కుమార స్వామి, బాస్కర్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతలు కార్యక్రమం విజయవంతం



*జూలపల్లి,ప్రభాతవార్త :*

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో గత వారం రోజుల నుండి ప్రతి ఇంటికి అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామ ప్రజలు అయోధ్య రామున్ని భక్తి శ్రద్ధలతో కొలుస్తూ,ఈ రోజుతో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని రామునిపై భక్తిని చాటుకున్నారు.

## రోడ్డు వేశారు కానీ మొరం పోయడం మరిచారు



*జూలపల్లి,ప్రభాతవార్త :*

జూలపల్లి మండలం కుమ్మరికుంట నుండి పెద్దపల్లి వెళ్లే రహదారికి మొరం పోయడాన్ని మరిచిపోయారు. తరచుగా వెళ్లే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా రోడ్డు కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపులా మొరాన్ని పోయించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

## లింగయ్య జ్ఞాపకార్థం ఒడిపిలవంచలో ముగ్గుల పోటీలు



**కాటారం, జనవరి 14, ప్రభాతవార్త**

మండలంలోని ఒడిపిలవంచ గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం సకినారం లింగయ్య జ్ఞాపకార్థం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేసినట్లు లింగయ్య కుమారులు కుమార్, భగత్‌లు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..సంస్కృతి సంప్రదాయాలను పురస్కరించుకొని తండ్రి జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలను గ్రామంలో నిర్వహించడం పట్ల పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హసన్ పర్తి వాకర్స్ ఆధ్వర్యంలో భోగి సంబరాలు

హసన్ పర్తి ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందు రోజు నిర్వహించుకునే భోగి పండుగ వేడుకలను హసన్‌పర్తి మండల కేంద్రంలో పెద్ద చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం ఉదయం వాకర్స్ సభ్యులందరూ చెరువు కట్టపై ఉన్న బతుకమ్మ బాండ్ వద్ద పెద్ద ఎత్తున భోగి మంటలను నిర్వహించుకుని ఒకరికొకరు భోగి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంక్రాంతి పండుగను కొత్త ధాన్యం ఇల్లు చేరడంతో రైతులందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరుగుతుందని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ తెలిపారు. సమాజంలో ఉన్న కొల్లబుద్ధిని, చెడుని భోగిమంటల్లో దహనం చేసి, మంచి మనసుతో కొత్త ఆలోచనలతో ఎదుటి వారికి సహాయం చేయాలని గుణాన్ని నూతన సంవత్సరం కల్పించాలని ఆయన కోరాడు. సభ్యులందరూ నూతన ఉత్సాహంతో తమ తమ వ్యాపారాలను, ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని ఆరోగ్య పరిరక్షణకు కేటాయించి వాకింగ్, వ్యాయమం, యోగ, స్విమ్మింగ్, క్రీడలకు కేటాయించుకోవాలని సూచించాడు. ఈ వేడుకల్లో మహిళ వాకర్స్ విజయ, జయప్రద, జ్యోతితో పాటు పావుశెట్టి వెంకటేశం, వెంకటస్వామి, కోడల మురళి, సతీష్, ప్రకాష్, రామరాజు, జగదీశ్వర్, సాంబయ్య, వేణు, బరుపటి సంపత్, ఎలక రాజు, సదానందం, కందుకూరి సంజీవ్, ఎండి.అహ్మద్, సదయ్య, గరిగే వెంకటేశ్వర్లు, శీలం వెంకటేశ్వర్లు, చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.






## పత్రికా కార్మికులు కార్మికులు ఏకం కావాలి



ప్రభాతవార్త- బాలసముద్రం: తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేది మంగళవారం హైదరాబాద్ బిల్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వ సౌకర్యాలు, సంక్షేమ పథకాల సాధన కోసం రాష్ట్ర మొదటి మహాసభ నిర్వహిస్తున్నారు. ఈ సభలో తెలంగాణ ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని అలాగే వివిధ రాష్ట్రాల న్యూస్ పేపర్స్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు మన రాష్ట్రంలోని అన్ని పత్రికల కంపెనీలు ప్రతినిధులు హాజరవుతున్నారు. కావున మన ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న అన్ని రకాల దినపత్రికల ఏజెంట్స్, పేపర్‌బాయ్స్ వాకర్స్ అధిక సంఖ్యలో ఈ సభకు తరలివచ్చి విజయవంతం చేయవల్సిందిగా. న్యూస్ పేపర్ ఏజెంట్స్ అసోసియేషన్, హనుమకొండ జిల్లా తరుపున పిలుపునిచ్చారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

### టీబీసీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్



ప్రభాతవార్త-కరీమాబాద్: 16వ డివిజన్ ధర్మారంలోని తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు అంకం సత్యం, వెంకటేశ్వర్లు, శివ తదితరులున్నారు.

## బండి సంజయ్‌కు స్వాగతం పలికిన రావుపద్మ



ప్రభాతవార్త- బాలసముద్రం: హనుమకొండ జిల్లాకి విచ్చేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమారు ఎల్కతుర్తి వద్ద హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ స్వాగతం పలికారు. అనంతరం దామెర గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సోలంకరి రాజేశ్వర్‌వుని కలిసి తన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ప్రభాతవార్త- సుబేదారి: హనుమకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటి కేంద్రంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు రెడ్ క్రాస్ సొసైటి వారు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటి సభ్యులు వేణుగోపాల్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## సంక్రాంతిని పురస్కరించుకొని క్రీడలు



పర్వతగిరి, జనవరి 10, ప్రభాతవార్త

మండలంలోని వడ్లకొండ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాల్‌పురం కబడ్డీ మెంబర్స్‌కి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను కనకయ్య కబడ్డీ టీంను ప్రోత్సహించి టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దారుఢ్యం, స్నేహసంబంధాలు మెరుగుపడుతాయని ఆయన అన్నారు.

## సౌభాగ్యానికి సంకేతం సంక్రాంతి

పరకాల- ప్రభాతవార్త: పండు వెన్నెలను నిండు జీవితాలతో కురిపించే సందడులే పండగలు. ప్రతీ దేశానికి పండుగలు ఉంటాయి. భారతదేశంలో ఉన్న పండుగలు విశిష్టమైనవి, విభిన్నమైనవి. అందుకే అవి విదేశాలకు సైతం మార్గదర్శకమయ్యాయి. ప్రతీ పండుగ ప్రాశస్త్యం కలిగి ఉండడమే భారతీయ సంస్కృతి ప్రత్యేకత. ప్రతి మనిషిలో ఉన్న ఆధ్యాత్మిక చైతన్యాన్ని వ్యక్తీకరింప చేయడానికి జీవన మాధుర్యాన్ని చవిచూడడానికి ఈ పండగలు ఎంతగానో దోహదపడుతాయి. అటువంటి హైందవ పండగలన్నింటిలో భోగి, సంక్రాంతి, కనుమ పండగలు ముఖ్యమైనవి. ప్రత్యక్ష దైవమైన సూర్యదేవుని దివ్యయాత్రకు సంబంధించిన పర్వదినమే సంక్రాంతి. సూర్యుడు ఆరు నెలలు ఉత్తరాభిముఖంగా, ఆరు నెలలు దోణముఖంగా సంచరిస్తాడు. వీటినే మనం ఉత్తరాయణం, దక్షిణాయనం అంటాము. సూర్యుడు ఒక్కొక్క నెల ఒక్కొక్క రాశిలోకి ప్రవేశిస్తాడు. ఈ లెక్కన ఏడాదికి 12 సంక్రాంతులు ఉన్న సూర్యుడు మకర సంక్రాంతిలోకి ప్రవేశించిన తరుణాన్ని మకర సంక్రాంతి అంటారు. దీనినే మనం సంక్రాంతి పండుగగా నెల రోజుల ముందే మొదలవుతుంది. భోగి రోజు తెల్లవారక ముందే లోకమంతా భోగి మంటలతో పండుగకు శ్రీకారం చుడుతుంది. భోగి మంటలు వెచ్చదనానికి కాకుండా జీవరాశులకు ఆయురారోగ్యాన్ని కలిగిస్తాయని ప్రాచీన సంప్రదాయాలు ఇప్పటికే చెబుతున్నాయి. భోగి రోజున మనలోని చెడును మంటల్లో కాల్చేయమని సందేశం కూడా ఉంది. తరువాత తలంటు పోసుకొని కొత్త బట్టలు ధరించి, పిండివంటలతో ఇరుగుపొరుగు, బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. సాయంత్రం చిన్న పిల్లలకు రేగిపళ్లు, శనగలు, చిల్లర పైసలు కలిపి భోగి పళ్ళ పోస్తారు. వేకవజామునే లేచి వాకిళ్లలో కళ్లాపులు చల్లి రంగురంగులతో రంగవల్లికలు తీర్చిదిద్దుతారు. కన్నెపిల్లల గొబ్బెమ్మల పాటలు పాడినా, హరిదాసులు హరిలోరంగ హరి అన్న గ్రామీణ ప్రాంతాలకే చెల్లింది. పట్టణాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లోనే సంక్రాంతి పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారనేది. జగమెరిగిన సత్యం, ఇక మూడువ రోజు కనుమ పండుగ రైతులకు ప్రత్యేక పర్వదినం రైతులు సంవత్సరమంతా పడిన శ్రమ పంట రూపంలో చేతికివచ్చిన ధాన్య రాశులు నట్టింట నిలిచే రోజు పాడిని ప్రసాదించే గోమాతను పంటకు సాయమై నిలిచిన బసవన్నను పూజిస్తూ దేశం సకల సౌభాగ్యాలతో కళకళలాడాలని రైతులు కాంక్షిస్తారు. ఇదిమాటను మరిచి చేసుకునే ఒక్క పండుగ ఇది. పల్లె ప్రాంతాలలో పశువులను పూజించడం నిర్వహిస్తారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నేషనల్ మెడికల్ అసోసియేషన్



ప్రభాతవార్త- సుబేదారి: ఆదివారం నేషనల్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ నూతన కార్య వర్గము వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో అధ్యక్షులు డాక్టర్ గుండా రవీందర్, సెక్రటరి డాక్టర్ మైదం రాజు, అడ్వైజర్స్ డా.వి.మోహన్‌రావు, డా.ఆర్.జగదీశ్వర్‌ప్రసాద్, కాంగ్రెస్ లీడర్ డా.పులి అనిల్, డా.దుర్గాప్రసాద్, డా.అరుణ్, డా.సురేష్, డా.ప్రశాంత్, డా.ఉషారాణి, డా.హరికృష్ణ, డా.రాజు, డా.పుట్ట మమేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కైట్ ఫెస్టివల్‌కి హాజరైన తెలంగాణ యూత్ ప్రధాన కార్యదర్శి రమాకాంత్‌రెడ్డి



ప్రభాతవార్త- సుబేదారి: హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్‌కి తెలంగాణ యూత్ ప్రధాన కార్యదర్శి కుటుంబ సమేతంగా పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్‌రెడ్డితో పాటు కాజీపేట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



ప్రభాతవార్త- సుబేదారి: వరంగల్ జిల్లా బస్టాండ్ సమీపంలో హెల్పింగ్ అండ్ సొసైటి ఆధ్వర్యంలో అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ఎంతో మంది నిరుపేదల అనాధలు అభాగ్యాలకు అన్నదానం ద్వారా వారికి కడుపునిండా భోజనం అందించాలన్నదే ఈ సొసైటి యొక్క ముఖ్య ఉద్దేశమని సొసైటి నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటి సభ్యులు పాల్గొన్నారు.

# బెల్లం అమ్మకాలపై అభయమేనా..?

**-యద్దేశ్చగా జాతరలో అమ్మకాలు సాగిస్తున్న నిర్వహకులు -గతంలో కంటే ఈసారి పెరిగిన అమ్మకాల షాపులు -దుకాణదారులను కలుసుకున్న ఎక్సైజ్ అధికారులు -ఏదేమి చోద్యమో అంటున్న పలువురు ప్రజాప్రతినిధులు -అసలు దారులు ఎవ్వరో అనేది ప్రశ్నార్థకమా .. టెండర్లు జరిగాయా ?**



**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతరలో బెల్లం అమ్మకాలు అభయం ప్రకారం జరుగుతున్నాయా .. లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. జాతరలో మాత్రం షాపులు బాగా వెలిశాయని అంటున్నారు. గతంలో కంటే ఈ సారి పెరిగిన అమ్మకాలు అనే ఆరోపణలు వస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ కన్నుసన్నల్లో మాత్రమే నడుస్తున్నాయనే విమర్శలు వస్తున్నాయి. దుకాణదారులతో కలిసి నడిపిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులకు తెలియకుండా సాగడం అనేది కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. దుకాణాల యజమానులతో ఎక్సైజ్ శాఖ అధికారులంతా కలిసి ముచ్చట చేసిన అనంతరమే ఆ విషయాలు తెలుసుకుని అభయం ఇచ్చి ఉంటారని ఆరోపిస్తున్నారు. ఆ విషయాలు తెలుసుకుని అభయం ఇచ్చి ఉంటారని అంటున్నారు. లక్షలాది రూపాయల వ్యాపారం వట్టిగా వదిలిపెట్టరనేది వాదనలు గట్టిగా వినిపిస్తున్నాయి. రెండు రోజుల క్రితం అదే ఎక్సైజ్ అధికారులు పట్టి బెల్లం వ్యాపారులతో కలిసి మాట్లాడినట్లు తెలుస్తుంది. అన్ని విషయాలను కూడా బెల్లం వ్యాపారులు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తెచ్చినట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికి ఈ నాలుగు రోజుల వరకు అమ్మకాలు చేసే విదంగా మాట్లాడినట్లు తెలుస్తుంది. ఆ తరువాత టెండర్లు ఎవరికి వచ్చాయో అప్పుడు తెలుస్తుంది. ఎండోమెంట్ అధికారుల ద్వారా జరిగే ఆ విషయం ఎలాగో వెలుగులోకి వస్తుందని ఎక్సైజ్ అధికారులు అన్నారు. మీకు మాత్రం ప్రతి విషయాన్ని తెలుపుతామని దుకాణదారుల అధికారులు, ఎక్సైజ్ అదికారులకు చెప్పినట్లు తెలుస్తుంది.

# యాదవజాతి రాజకీయాలలో రాణించాలి



**గార్ల, జనవరి14 ప్రభాతవార్త:** యాదవజాతి యువత విద్యా ఉపాధి ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో రాణించాలని తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్రఅధ్యక్షులు కూరాకుల నాగభూషణం యాదవ్ అన్నారు. సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు అధ్యక్షతన ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని సంఘంనాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో బీసి కులాలలో అత్యధిక శాతం జనాభా యాదవులే ఉన్నారన్నారు. కలిసికట్టుగా నడుస్తు సంఘాన్ని చైతన్యం చేస్తు రాజకీయాల్లో ముందువరుసలో నిలబడి తమజాతికి గుర్తింపు తెస్తు రాజకీయాలను శాసించాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకు జిల్లా అధ్యక్షులు మండల, గ్రామాల అధ్యక్ష,నాయకులను సమన్వయం చేస్తు ముందువరుసలో నిలబడే విధంగా బాద్యతలు తీసుకోవాలని సూచించారు. జాలిని చైతన్యం చేయడంలో మానుకోటజిల్లా ముందు వరుసలో ఉండేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి తోట నరేష్‌యాదవ్, పట్టణ అధ్యక్షులు పెరుగు వేణుయాదవ్, పట్టణ ప్రధాన కార్దయర్శి పెద్దబోయిన రవియాదవ్, చిత్తారి ప్రవీణ్‌యాదవ్, తెల్లబోయిన కృష్ణయాదవ్, తదితరులున్నారు.

# ఘనంగా భోగి పండగ సంబురాలు - హాజరైన ఎమ్మెల్యే విజ్జన్న



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.** మండలంలోని భోగి పండుగ సంబురాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో భోగి, సంక్రాంతి సంబురాల్లో మహిళలు, యువకులు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, చిన్నారుల కోలాటాలు అందరినీ అలరించాయి. గాంధీనగర్‌లోని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన భోగి కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిథిగా హాజరై భోగి మంటలను వెలిగించి, సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే సిరులు తెచ్చే పండుగ అని, గాంధీ నగర్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో భోగి పండుగ సంబరాలను ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఇంటిల్లిపాదికి ఆనందాన్నిచ్చే పండుగ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాల్లో అత్యంత ఆనందంగా జరుపుకునే పండుగ అని, భోగ భాగ్యాలు తెచ్చే పండుగ భోగి పండుగ అని, ప్రజలంతా సు ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ సభ్యులు తదితరులున్నారు.

# ములుగు వార్త

## మంత్రి సీతక్క సహకారంతో గుర్రంపేట సమ్మక్క

**సారలమ్మ జాతరను విజయవంతంగా నిర్వహిస్తా గుర్రంపేట జాతర చైర్మన్ కొండపర్తి సారంగ పాణి కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి**



**ములుగు, జనవరి 14, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సహకారంతో వెంకటాపూర్ (భూపాలపల్లి) మండలంలోని గుర్రంపేట గ్రామంలో ఫిబ్రవరి 21 నుండి 24 వ తేదీ వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతంగా నిర్వహిస్తామని జాతర కమిటీ చైర్మన్ సారంపాణి, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోడూరి రమేష్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా గుర్రంపేట జరిగే మేడారం జాతరను స్థానికుల సహకారంతో నిర్వహిస్తుండటంతో ఈ ప్రాంత భక్తులు సమ్మక్క సారలమ్మ తల్లులను ఎంతో భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకుంటారని వారు పేర్కొన్నారు. జాతర నిర్వహణ సమయంలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా జాతర కమిటీ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తులకు ఉండేందుకు, జాతరకు వచ్చే భక్తుల వాహనాలు, ఎడ్ల బండ్లు ఉండే ఏర్పాటు, త్రాగునీరు అందించడం, షాపింగ్స్ ఏర్పాటు చేసుకోవడం, దర్శనానికి క్యూ లైన్‌ల ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు జాతరలో ఎంతో పకడ్బందీగా బందో బస్తు నిర్వహిస్తారని ఆయన వివరించారు. కోరిన కోర్కెలు తీర్చే గుర్రంపేట మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సారంగపాణి, రమేష్‌లు ప్రజలకు పిలుపునిచ్చారు.

## కేశవాపూర్‌లో రాములోరి అక్షింతలు పంపిణీలో



**వెంకటాపూర్, జనవరి 14, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామంలో అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను హనమాన్ మాల దీక్ష పరులు ఆదివారం ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పైడాకుల మల్లేశ్, గోవిందు రాజ్ కుమార్, పెరుక నర్సింగ రావు, వడ్లూరి దేవెందర్, పైడాకుల రవీందర్, తోట రాజు, వేముల నితిన్, మల్లెబోయిన పూర్ణచందర్, పచ్చిమట్ల తిరుపతి, తోట సతీష్, వేముల మురళి, సిరంగి చొక్కారావు, బాషావేని కుమారస్వామి, సిరంగి మహేందర్, డి. సుధాకర్, వెంగల గణేష్, మేకల బాబురావు, జవాజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశయానికి అడ్డంకిగా ఆర్థిక ఇబ్బందులు

**గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ఎంపికైన కళాకారుడు**

**23న ఇటలీకి వెళ్ళనున్న బత్తుల ఉపేందర్**

**అత్యున్నత పురస్కారానికి ఎంపికైన కళాకారుడు**

**మిమిక్రీ, మైమ్, గేయ రచన, చిత్రలేఖనం, జానపద గాయకుడు, బీట్ బాక్సర్, ఈవెంట్ ఆర్గనైజర్, డబ్బింగ్ ఆర్టిస్ట్**

**నిరుపేద కళాకారుడికి ప్రభుత్వ ప్రోత్సాహకం కరువైన వైనం**

**జీవనోపాధి కరువుతో కూలీ నాలీ చేసుకుంటున్న పేద కళాకారుడు**

**ఇటలీ వెళ్లేందుకు ఆర్థిక సహాయానికి బత్తుల ఉపేందర్ అభ్యర్థన**

**ప్రోత్సాహం ఇస్తే భారతీయ కళాకృతులను ఖండాంతరాలకు వ్యాపింప చేస్తా**

**గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు అర్హత సాధించిన కళాకారుడు బత్తుల ఉపేందర్**





**ములుగు, జనవరి 14, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బత్తుల ఉపేందర్‌కు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఎంపికయ్యారు. ఈ నెల 23 న ఇటలీలో జరుగుతున్న గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు హోల్డింగ్ సెలక్షన్‌కు వెళ్లనున్నారు. ఇండియా నుండి మొత్తం ముగ్గురు వ్యక్తులు (డ్రిల్ మ్యాన్ క్రాంతి, ఆరుద్ర శ్రీనివాస్, బత్తుల ఉపేందర్) ఎంపిక కాగా, అందులో బత్తుల ఉపేందర్ ఒకరు కావడం విశేషం. ఇటలీ లో సెలక్షన్స్ కు సూర్యపేట జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రానికి డ్రిల్ మెన్ క్రాంతి కుమార్ సహకారంతో ఎంపికకు వెళ్తున్నారు. ఇటలీలో ఈనెల 23 నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఉండి, అడ్వెంచర్ (సాహస కృత్యాలు), బీట్ బాక్స్, మైమ్ వేరియేషన్స్ లలో ప్రదర్శన ఇవ్వనున్నారు. వివరాలలోకి వెళితే.., ఉమ్మడి వరంగల్ జిల్లా ఏటూరునాగారం మండలంలోని పప్కాపురం అనే కుగ్రామంలో 1980 లో నిరుపేద కుటుంబానికి చెందిన బత్తుల సమ్మయ్య, లక్ష్మి దంపతుల జేష్ట పుత్రుడు. పట్ట భద్రుడైన ఉపేందర్ తన తాత, నానమ్మ స్వతాహాగా కళాకారులైనందున వారిని స్ఫూర్తిగా తీసుకొని కళల పట్ల ఆసక్తి పెంచుకున్నారు. 7వ తరగతి చదువుతున్న రోజుల్లోనే పాఠశాలలో మిమిక్రీ, చిన్న చిన్న నాటికలు, జానపద గీతాలు, కోయ డ్యాన్స్ నృత్యాలు, పాటలు పాడటం చేసే వారు. అప్పటి నుండే తాను కళల పట్ల మరింత ఆసక్తి పెంచుకున్నప్పటికీ నిరుపేద కళాకారుడు ఉపేందర్ జీవనోపాధి కోసం వైద్య వృత్తిని ఎన్నుకొని ఆయుర్వేదంలో ఏఎంబీఎస్ (పీఎంపీ) లో పట్టా సాధించి పప్కాపురంలో కొద్ది నెలలు వైద్య వృత్తిని చేపట్టిన తరువాత ఏర్పడ్డ పరిణామాల కారణంగా గ్రామాన్ని విడిచి వలస వెళ్లి వెంకటాపూర్ గ్రామానికి చెందిన స్వరూపను వివాహం చేసుకున్నారు. ఓ వైపు కళలను ప్రదర్శిస్తూనే కుటుంబ పోషణ కోసం కూలీ ( కార్పెంటర్, పేయింటర్, వెల్డింగ్ వర్క్, కప్‌బోర్డు వర్క్, గ్లాస్ వర్క్, సీలింగ్ వర్క్ ) పనిచేసుకుంటూ కళల్లో మరింత ప్రావీణ్యం సంపాధించడానికి ఎన్నో నిద్రలేని రాత్రులు ప్రాక్టీస్ చేశారు. ప్రధానంగా మిమిక్రీ, వెంట్రిలాక్విజమ్ (టాకింగ్ డాల్) లలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించారు. బీట్ బాక్స్‌లో యూనివర్సల్ రికార్డ్సు సాధించిన ఆయన మార్షల్ ఆర్ట్స్ (బుడోకాన్) స్టైల్‌లో బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్, డ్యాన్స్‌లో మంచి ప్రావీణ్యం సాదించారు. గేయ రచయితగా, చిత్రలేఖనం, శిల్ప కళా నైపుణ్యం (కర్రపైన) లలో మంచి ప్రావీణ్యం సాధించారు. ఇదిలా ఉంటే వెంకటాపూర్ గ్రామానికి చెందిన జాతీయ, అంతర్జాతీయ ఇంద్రజాలికుడైన మార్త రవిని చూసి ఇన్స్‌పైర్ అయి డాక్టర్ నేరేళ్ల మాధవ్ ఆధ్వర్యంలో ఆయన సూచనలు, సలహాల మేరకు మిమిక్రీ నేర్చుకోవడం జరిగిందని ఉపేందర్ తెలిపారు.

**ఆర్థిక ఇబ్బందుల్లో నిరుపేద కళాకారుడు...**
**ఇటలీ పోవడానికి డబ్బు సహాయానికి అభ్యర్థన...**
**ఆర్థిక చేయూతనందించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి...**

ఇటలీ దేశంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ఎంపికైన వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన బత్తుల ఉపేందర్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రపంచ స్థాయి అత్యున్నత పురస్కారం ఎంపికకు అర్హత సాధించిన నిరుపేద కళాకారుడికి ఇటలీ వెళ్లేందుకు ఆర్థికంగా అంత స్తామత లేకపోవడం ఆయనకు శాపంగా మారింది. తాను ఇటలీ వెళ్లి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుకు అర్హత సాధించేందుకు తనకు ఆర్థిక చేయూతనందించాలని ఆయన పలువురు దాతలను కోరుతున్నారు.

**అవార్డులే ఆయనకు ఆభరణాలు...**

వెంకటాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కళాకారుడు బత్తుల ఉపేందర్ గత ఇరవై ఏళ్లుగా ఎన్నో లెక్కలేనన్ని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో యూత్ ఫెస్టివల్ నేషనల్ అవార్డు, ఎన్‌వైకే డిపార్టుమెంట్ కర్ణాటక నుండి బెస్ట్ మిమిక్రీ స్టార్ అవార్డు, ముంబాయిలో జరిగిన ఇండియాస్ గాట్ టాలెంట్ షోలో తెలంగాణలో ఫస్ట్ మిమిక్రీలో నేషనల్ గోల్డ్ మెడల్ అవార్డు, యుఆర్‌ఎఫ్ కలకత్తలో గోల్డ్ మెడల్ విత్ నేషనల్ అలవార్డు తో పాటు అవార్డులు వరించాయి.

**ప్రోత్సాహం అందింస్తే భారతీయ...**
**కళాకృతులను ఖండాంతరాలకు వ్యాపింపజేస్తా...**
**గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ఎంపికైన ఉపేందర్...**

తనకు ప్రభుత్వ ప్రోత్సాహకం కరువైందని, ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తే భారతీయ కళాకృతులను ఖండంతరాలకు వ్యాపింపజేస్తానని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ఎంపికైన నిరుపేద కళాకారుడు బత్తుల ఉపేందర్ ప్రభాతవార్తకు తెలిపారు. తనకు గత ప్రభుత్వాలు ప్రోత్సాహం అందించడంలో పట్టించుకోలేదని, ప్రస్తుత పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రేస్ ప్రభుత్వం తనకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## వైభవంగా గోదాదేవి కళ్యాణం



**ఏటూర్‌నాగారం, జనవరి 14, ప్రభాతవార్త:**
స్థానిక శ్రీ సీతారమచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం వైభవంగా గోదాదేవి కళ్యాణాన్ని అర్చకులు నాగేశ్వరరావు శర్మ వేధ మంత్రోశ్చరణల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నాగేశ్వరరావు శర్మ మాట్లాడుతూ గోదాదేవి, రంగనాధుల కళ్యాణానికి విశేషముందని గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి శ్రీ రంగనాధుని వివాహమాడటం గోదాదేవి కళ్యాణ ప్రత్యేకత అని వివరించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్ గౌడ్, తాడూరి వీర బాంధవ స్వామి, ఇర్సవడ్ల భిక్షపతి, బ్రహ్మం, సదానందం, సుదర్శన్, భద్రు నాయక్, వీరాచారి, కృష్ణవేణి దంపతులు, కాకులమర్రి భాస్కర్‌రావు, పర్వతాల రాంబాబు, చిదిరాల రాము తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా బోగి సంబరాలు



**ఏటూర్‌నాగారం, జనవరి 14, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో బోగి సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ( పత్యేక వేకువ జామునే బోగి మంటలువేసుకొని సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతి అంటే మూడు రోజుల పాటు జరుపుకునే సంబరాల పండుగ అని ఈ పండుగ రోజులో మొదటి రోజు బోగి పండుగ ఆధ్యాత్మికంగా బోగి మంటలను అగ్ని దేవునికి ఆరాధన పరిగణిస్తారు. మనకున్నపీడలన్నీ తొలగిపోయి, మానసిక ఆరోగ్యం, విజయాలను చేకూరుతాయనేది బో గి మంటల పరమార్ధం. బోగి సందర్భంగా ప్రతి ఇంటి ముందు రంగు రంగుల రంగవళ్లులు, గొబ్బెమ్మలతో అలకంకరించారు. ఈ సందర్భంగా చిన్నారులు హరిదాసుల అలంకరణలో పలువురిని ఆకర్షించారు. పిల్లలకు బోగి పండ్లు పోసి పెద్దలు ఆశీర్వదించారు. పిల్లలు ఉత్సాహంగా గడిపారు.

# గిరిజన, గిరిజనేతరుల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తా..

**ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**డా.శంకర్ నాయక్**



**ఏటూర్‌నాగారం, జనవరి 14, ప్రభాతవార్త:**
గిరిజన, గిరిజనేతరుల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్య క్షులు డా.శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపిగా తనకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, మంత్రి సీతక్కను కోరినట్లు ఆయన తెలిపారు. తాను తెలంగాణ ఉధ్యమంలో చురుకుగా పాల్గొన్న ఉధ్యమ కారుడనని, కేంద్రం సింగరేణి గనులను ప్రైవేటీ కరణ చేయాలనుకున్నప్పుడు కార్మికులతో కలిసి పోరాటం చేసి సింగరేణి గనులను కాపాడుకున్నామని అన్నారు. కేంద్రం రైతులపై తెచ్చిన నల్ల చట్టాలపై ఢిల్లీలో పోరాడి గెలిచామన్నారు. తనకు ఎంపిగా అవకాశమిస్తే బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాట్లకు కృషి చేస్తానని, మేడారం సమ్మక్క, సారలమ్మ జాత రకు జాతీయ హోదా కల్పించడంతో పాటు బీడి కర్మాగారాన్ని తెరిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గాల నుండి గిరిజన కమ్యూనిటీకి చెందిన తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. ప్రజా సేవకే తన జీవితం అంకింత చేస్తానని ఆయన తెలిపారు. జిల్లా నాయకులు ఖలీల్ ఖాన్, ప్రధాన కార్య దర్శి వావిలాల చిన్న ఎల్లయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి పండుగ వేడుకలు

పరకాల- ప్రభాతవార్త:

పరకాల డివిజన్‌లో భోగి పంటలతో సంక్రాంతి సంబరాలు మొదల య్యాయి. సంక్రాంతి సంబరాలు అంబరా న్నంటుతున్నాయి. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా సంబరాలు జరుగుతున్నాయి. ఆదివారం అంగరంగ వైభవంగా ఇంటింటా భోగి మంటలతో పండుగ జరుపుకొన్నారు. మహిళలు, వృద్దులు, చిన్న పిల్లలు భోగి మంటల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆడుతున్నారు. భోగి పండుగ మొదలు కావడంతో ఇంట్లోని పాలవస్తువులు, దుంగలతో భోగి మంటలు వేస్తున్నారు. పరకాల పట్టణం, మండలం, శాయంపేట, ఆత్మకూరు, నడికూడ, దామెర మండలాల్లో భోగి వేడుకలు



అంబరా న్నంటాయి. చిన్న పెద్ద అంతా భోగి మంటలు వేశారు. ఒకరికొకరు భోగి శుభాకాంక్షలు తెలుపు కున్నారు. తెల్లవార కముందే భోగి మంటలు వేసి సాంప్రదాయ దుస్తులను బందు వులను ఇరుగు పోరుగు వారితో కలిసి ఉత్సా హంగా భోగి పండుగ వేడుకలను జరుపు కున్నారు. గ్రామాలు పట్టణాల ప్రజలంతా సంక్రాంతి సంబరాలు జరుపుకోవడానికి ఎంతో ఆసక్తి చూపడంతో పల్లెలన్నింటికి సంక్రాంతి కళ వచ్చింది. ఇంటింటా పిండి వంటల సందడి, గంగిరెద్దుల ఆటలు, మహిళలు, యువతులు తమ వాకిళ్లలో అందమైన సంక్రాంతి రంగ వల్లులను వేశారు. పట్టణంలో మహిళలు వాకిళ్లను సంక్రాంతి ముగ్గులతో అందంగా అలంకరించారు. సాయంత్రం వేళ చిన్నారులకు భోగి పండ్లను పోగి తమ ముచ్చట తీర్చుకున్నారు. ఆలయాల్లో భోగి పండుగ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భోగి, సంక్రాంతి వేడుకలతో పట్టణంలో కొత్త కళ సంతరించుకుంది. అదేవిధంగా గ్రామాల్లో చిన్నారులు పతంగులు ఎగురవేసి పండుగలకు కళ తీసుకొచ్చారు.

# ప్రశ్నార్ధకంగా పాఖాల తైబంది సాగు..

## -నాడు సంపూర్ణ సాగు ప్రకటించిన నేడు సగం సాగేనా..!

ఖానాపురం, జనవరి 14, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ధాన్యాగారంగా పేరుగాంచి పర్యాటక రంగంలో పాఖాల సరస్సు అంటే తెలియని నాధుడే తెలుగు రాష్ట్రాల్లో లేడు అంటే అతిశయోక్తి కాదు. అలాంటి పాఖాల తైబంది సాగు అంటే వరంగల్ జిల్లాలోనే ఎదురు చూసే వ్యక్తులు ఉంటారు. అలాంటి పాఖాల రబి తైబంది సాగును నేడు అధికారులు నవ్వుల పాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారు. కనీసం ఏం జరుగుతుంది అని కూడా అడుగుదామంటే ఐబి అధికారులు ఫోన్ బిజీ టోన్‌లో పెట్టుకునే పరిస్థితిల్లో ఉన్నారంటే దీనికి అర్ధమేమిటో అర్థంకాని పరిస్థితులో ఉన్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే గత కొన్ని రోజుల క్రితం పాఖాల ఆయకట్టు క్రింద ఉన్న 2వేల ఎకరాలకు పూర్తి ఆయకట్టుతో సాగునీరందిస్తామని అధికారులు చెప్పడంతో ఆయకట్టు రైతులందరు నారుమళ్లు సిద్ధం చేసుకొని నార్లు పోసి రేపో మాపో నాటు వేసే పరిస్థితిలో ఇక మీకు నీళ్లు రావు మీరు నాటు వేయకండని కొందరు నాయకులు చెప్పడంతో అసలు ఏమి జరుగుతుందో తెలియక ఆయాకట్టు రైతులు పలుమార్లు అధికారులకు ఫోన్ చేసినా ఫోన్‌లకు అందుబాటులో ఉండకుండా మాకేం తెలియదని నిర్లక్ష్యపు సమాదానాలు చెబుతుంటూ ఫోన్లను స్విచ్ఆఫన చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బురావుపేట దర్మా రావుపేట రైతులకు పూర్తి సాగు ఇస్తు న్నామని ప్రకటించడంతో రైతులందరు అప్పో సప్పో చేసుకొని నారుమళ్లను సిద్దం చేసుకున్న క్రమంలో నేడు సంగెం కాల్వ మూడు నాలుగు తూములను నీటి పారకం లేకుండా జేసిబి సహా



యంతో పూడ్చి వేస్తున్నారని తెలియడంతో రైతులు పెద్దఎత్తున వెళ్లి నిరసన కార్యక్రమం చేపట్టడంతో అడ్డుగా వేస్తున్న కట్టను తొలగించి కొందరు వ్యక్తులు అక్కడి నుండి వెళ్లిపోయారు. రైతులు మాట్లాడుతూ పూర్తి సాగు సాధ్యం కానప్పుడు మమ్మల్ని ఎందుకు ఆగం చేయడమని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

**పూర్తి సాగు సాధ్యమేనా.....**

గత ప్రభుత్వం గోదావరి జలాలు తీసుకొచ్చిన



క్రమంలో ఆయకట్టు రైతులందరికి నీరందించాలని ప్రణాళికలు రూపొందించారు. ఆ తరహాలోనే ఈ సారి కూడా రబిలో రైతులందరికి నీళ్లందించాలనే ఉద్దేశంతో పూర్తి సాగు ప్రకటించిన కాల్వల పరిస్థితి సక్రమంగా లేకుండా మోటర్ల వాడకం ఎక్కువ అవ్వడంతో చివరి ఆయకట్టు వరకు నీరందడం సాధ్యం కాదని ఓ అధికారికి చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా కూడా బుదరావుపేట, ధర్మరావుపేట గ్రామాల రైతులు నాట్లు వేయకపోవడమే మంచిదని ఓ అధికారి మనుసులో మాట చెప్పాడు. దీంతో పాటు తుంగబందం కింద ఉన్న దుంపిల్లపాయ, గంగదేవిబోడుకు నీళ్లందడం కూడా ప్రశ్నార్ధకమే అని దీంతో పాటు జాలుబందం, పసునూరు పారకం కూడా ఓ ప్రశ్నార్ధకమే అని ఒక అనుభవం ఉన్న అధికారి చెప్పాడు. ఏదేమైనా పాఖాల సరస్సు క్రింద 9 నుంచి 10వేల ఎకరాల సాగు మాత్రమే సాధ్యమేనని అన్నారు.

# మేడారం పనులు అందుబాటులోకి తేవాలి

మేడారం, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :**

మేడారం జాతర సమీపిస్తుందని, భక్తుల రద్దీ పెరిగింది .. పనులు అందు బాటులోకి తేవాలని ఆయా శాఖల అధికారులను ఐటిడిఏ పీవో అంకిత్ ఆదేశించారు. ఆదివారం జాతర పరిసరాలను సందర్శించారు. జంపన్న వాగులో జరుగుతున్న ఇసుక చదును పనులు ముమ్మరంగా చేస్తున్నారు. వాగులోని మెట్లపై నల్లాల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ రోజు ఆదివారం మేడారం అంతా భక్తులతో నిండింది. గత వారం కంటే ఈ వారం బాగా పెరిగింది. అందుచేత పనులు అందుబాటులోకి తేవాలన్నారు. వాగులో రూ.5.5 కోట్లతో ఇసుక చదును పనులు, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో సాగుతున్నాయి. రూ.2.5 కోట్లతో బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ నల్లాల పనులు దగ్గర పడుతున్నాయి అని అధికారులు పీవో దృష్టికి తెచ్చారు. ఊరట్టం లోని సిమెంట్ పనులు దగ్గర పడ్డాయి. ఐటిడిఏ క్యాంపు కార్యాలయం వెనుక సీసీ రోడ్డు పనులు పూర్తిగా దగ్గర పడ్డాయన్నారు. అదేవిధంగా ఆర్ అండ్ బీ శాఖ ద్వారా నార్లాపురం చివరి నుండి చింతల క్రాస్ వద్దకు చేపట్టిన పనులు సాగుతున్నాయని ఆ శాఖ అదికారులు తెలిపారు. అదేవిధంగా శివరాంసాగర్ చెరువు నుండి మేడారం ఊరిలోకి ఐదు బిట్లుగా చేస్తున్న బీటీ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

**జనవరి 21 లోపులా పనులు అందుబాటులోకి రావాలి**

9 శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులన్ని జనవరి 21 లోపులా అందుబాటులోకి రావాలని





ఈ మధ్యలో శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మేడారాన్ని సందర్శించి పనుల పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారని పీవో తెలిపారు. ఇందు మూలంగా పనులన్ని పురోగతిలోకి వస్తే బాగుంటాయని అన్నారు. అంతే కాకుండా భక్తులకు లోటుపాట్లు ఏ మేరకు జరిగాయో పనుల పురోగతిని బట్టి తెలుసుకోవచ్చునని అన్నారు. పనులు పెండింగ్‌లో ఉన్నట్లయితే కావాల్సిన పనులు ఎక్కడెక్కడ కావాలో తెలియకుండా పోతుందన్నారు. అందువల్ల నీటి పారుదల శాఖ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఎ శాఖ, పారిశుద్ధ్య పనుల శాఖ, ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లయితే విధించిన నిర్ణీత గడువు లోగా పూర్తి చేసినట్లు అయితే భక్తులు కూడా సునాయసంగా దేవతలను దర్శించుకోవచ్చునని అన్నారు. పీవో వెంట ఏపీవో వసంతరావు, ఎంఐఈఈ శ్రీనివాస్, అజయ్‌లు, డీఈ సదయ్య, ఏఈ ప్రశాంత్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఈఈ అజయ్‌కుమార్, డీఈ రవీందర్, ఏఈలు వాసుదేవ్, అశ్విని, పారిశుద్ధ్య పనుల అధికారులు, డీపీవో వెంకయ్య, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీగోదాదేవి అమ్మవారి కళ్యాణం

భూపాలపల్లి, జనవరి14, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రీగోదాదేవి అమ్మవారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ధనుర్మాస వ్రత సమాప్తం, భోగి పర్వదినంను పురస్కరించుకొని మంజూర్‌నగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎంతో అంగరంగ వైభవంగా శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంను నిర్వహించగా వందలాది మంది భక్తులు హాజరై తిలకించారు. కళ్యాణ వేడుకల కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి దంపతులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.

# స్వామివారిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

కాళేశ్వరం, జనవరి 14, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ దంపతులు ఆదివారం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాసన ఆలయ అర్చక స్వాములు వేదపిండితులతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ముక్తీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పార్వతి అమ్మవారి ఆలయంలో కలెక్టర్ దంపతులకు స్వామివారి శేషవస్త్రములతో సన్మానం చేసి ఆశీర్వ చనం చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు కామిడి రాంరెడ్డి, శ్యాం సుందర్ దేవుడా, ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న రామగుండం కమీషనర్

కాళేశ్వరం, జనవరి 14, ప్రభాతవార్త



శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర సన్నిదానానికి విచ్చేసిన రామగుండం పోలీస్ కమీషనర్ రేమా రాజేశ్వరికి ఆలయ అర్చకులు ఘనంగా పూర్ణ కుంభం స్వాగతం పలికారు. ముక్తీశ్వరుణ్ణీ దర్శించుకున్న అనం తరం అభిషేకం అమ్మవారి ఆల యంలో అర్చకులు ముక్తీశ్వర స్వామివారి శేషవస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్ రావు, చెన్నూరు సిఐ వాసుదేవర రావు పాల్గొన్నారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త



కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్య లకు సంక్రాంతి శుభాకాంక్షలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలియ జేశారు. ఈ పండుగ మీ జీవితంలో కొత్త ఆరంభాలు, శుభాలను తీసుకురావాలని కోరుకుంటూ మీకు బంధుమిత్రులందరికి మకర సంక్రాంతి శుభాకాంక్షలు, మీ జీవి తంలో ఈ సంక్రాంతి ఈ సంక్రాంతి సరికొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నారు.

# హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పతంగుల ఉత్సవం

**- కైట్ ఫెస్టివల్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**





*ప్రభాతవార్త- సుబేదారి:*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కైట్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించి అక్కడికి వచ్చిన యువతీ యువకులతో కలిసి పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను ఎమ్మెల్యే గుర్తు చేసు కున్నారు. సంక్రాంతి పండుగ సమయంలో బాల్యంతో తన మిత్రులతో కలిసి పండుగను ఆనందోత్సవాలతో జరుపుకొనేవారని పండగ సందర్భంగా పతంగులను ఎగరవేసే వారమని అన్నారు. గతంలో ఎంతో వేడుకగా, ఉత్సాహంగా పండగలను జరుపు కునేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, ట్రైని కలెక్టర్ శ్రద్ధాశుక్లా, రెడ్‌క్రాస్ సొసైటి రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈవీ శ్రీనివాస్, పర్యటక శాఖ మున్సిపల్ అధికారులు పలువురు కార్పొరేటర్లతో పాటు చిన్నా రులు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పార్టీ కోసం కష్టపడ్డ ఇనుగాలకు ఎమ్మెల్సీపదవి ఇవ్వాలి

**-నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్**



**నడికూడ,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుండి పరకాల నియోజకవర్గ భాధ్యతలు తీసుకొని పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ నియోజక వర్గంలో గ్రామ కమిటీలు,మండల కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేశారని అన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీలో పరకాల టికెట్ ఆశించినా పార్టీ అధిష్టానం కొండా సురేఖకు టికెట్ ఇచ్చారని,మొన్నటి ఎన్నికల్లో కూడా టికెట్ ఆశించగా అధిష్టానం రేవూరి ప్రకాశ్‌రెడ్డికి టికెట్ కేటాయించారని అయినప్పటికీ పార్టీ ఆదేశాల మేరకు వారి గెలుపు కోసం కష్టపడ్డారని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కోసం పని చేసిన ఇనుగాల వెంకట్రామిరెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ, జనవరి 14, ప్రభాతవార్త*

క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. గోరికొత్తపల్లి మండలకేంద్రంలో ఆదివారం ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాయంపేట, రేగొండ ఉమ్మడి మండలాల వాలీబాల్, కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యే టాస్ వేసి యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..క్రీడలతో యువతకు శారీరక మానసిక ఉల్లాసంత పాటు, స్నేహభావం, పట్టుదల, నైపుణ్యత పెరుగుతుందన్నారు. క్రీడల వలన యువతలో స్నేహభావం పెంపొంది లబ్ది చూకూ రుతుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజ మని, ఓడిన వారు నిరాశ చెందకుండా పట్టు దలతో ప్రయత్నాలు కొనసాగిసత్తే ఎప్పటికైనా మరోసారి గెలుపు ఖాయ మవుతుందని ఎమ్మెల్యే యువతకు పిలుపునిచ్చారు. క్రీడలతో ఐక్యతగా ఒకచోట చేరి సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సంఘం నాయకులు కలన కట్టుగా క్రీడాకారులకు క్రీడలు నిర్వహించటం పట్ల యువ తను అభినందించారు. తాను క్రీడా కారులను నిర్వాహకులు గెలిచిన వారికి మొదటి బహు మతిగా రూ.5,116/-, ద్వితీయ బహు మతిగా రూ.3,116/-, తృతీయ బహు మతిగా ఆటల్లో ప్రతిభ కనబరిచిన క్రీడా3 కారులకు బహుమతులను నిర్వాహకులు అంద జేయడం అభినందనీయమన్నారు. అనం తరం గ్రామాల్లో స్నే ఊత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గులు గెలు పొందిన మొదటి, రెండవ, మూడవ బహు మతులను మహిళలకు ఎమ్మెల్యే అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సూదనబోయిన రజిత, టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, లీగల్‌సెల్ జిల్లా నాయకులు బొట్ల తామస్, ముదిరాజ్ యూత్ నిర్వాహకులు సుమన్



ముదిరాజ్, అన్వేష్ ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు సూరం వీరేందర్, మేకల భిక్షపతి, బండారి దేవేందర్, బోయిని వినోద్ కుమార్, సేర వేణు, సందెల మధుకర్, మాజీ ఎంపిటీసీ పట్టెం శంకర్, మాజీ సర్పంచ్ సూదనబోయిన ఓం ప్రకాష్, చిగురుమామిడి కుమార స్వామి, పత్తి తిరుపతి, కనకం రమేష్, కొరెట్లపల్లె రాజేందర్, సురేందర్ రెడ్డి, రొంటాల సదయ్య, కోలపాక సాంభయ్య, ప్రేమాజీ, ఓజాజీ, శివాజీ, కానుగుల తిరుపతి, నాంద్రె రవీం దర్, శ్రీరామ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.హెచ్.ఆర్.సీ నడికూడ మండల అధ్యక్షుడుగా జమాలుద్దీన్ నియామకం

*నడికూడ,ప్రభాతవార్త:*

నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి నడికూడ మండల అధ్యక్షుడుగా నడికూడ మండల కేంద్రానికి చెందిన మహ్మద్ జమాలుద్దీన్ నియామకమయ్యారు. ఎన్.హెచ్.ఆర్.సీ రాష్ట్ర అధ్యక్షుడు బుద్దిపడగ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునీల్‌కుమార్ ఆదివారం నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థల్లో జరిగే అవినీతి అక్రమాలను వెలికి తీసి సామాన్యులకు అండగా నిలుస్తామని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ భాధ్యతలు అప్పగించిన రాష్ట్ర,జిల్లా కమిటీకి జమాలుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్రాంతి ఎఫెక్ట్

**-బోసిపోయిన పట్టణాలు**
**-జనంతో నిండిన పల్లెలు**
**-ఘనంగా భోగి పండుగ, నేడు సంక్రాంతి, రేపు కనుమ**

*ప్రభాతవార్త,ప్రతినిధి- హన్మకొండ:*

తెలుగు ప్రజలు జరుపుకునే అతిపెద్ద పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటి ముచ్చటగా మూడు రోజులు జరుపుకునే సంక్రాంతి పండుగ సంబరాలు పల్లెల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణాల నుండి ప్రజలు పల్లెలకు పరుగులు పెట్టారు. దీంతో జనం లేక





పట్టణాలు బోసిపోయాయి. నిండుకుండలా పల్లెలు జనంతో కిక్కిరిసాయి. ముచ్చటగా మూడు రోజుల పండుగ అయిన సంక్రాంతి ఆదివారం పల్లెల్లో ప్రారంభం కాగా ఘనంగా భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఐలోని మల్లన్న, కొమురవెల్లి దేవులకు పల్లెల్లో ఇంటింటా భోనాలు సమర్పించారు. తెలుగు ఆడపడుచులు ఇంటిముందు ముగ్గులు వేసి, రంగులను నింపి గొబ్బెమ్మలను పెట్టడంతో ప్రతి ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులతో పల్లెవాకిళ్లన్ని రంగులమయమైనాయి. ప్రతి ఇంటా పిండి వంటలతో గుమగుమలాడుతూ ఇంటిల్లిపాది పిల్లా జల్లా సంక్రాంతి పండుగ సంబరాల్లో మునిగి తెలుసుతున్నారు. ప్రతి గ్రామంలో రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తుండగా ఆడపడుచులు తమ నైపుణ్యంతో ముగ్గుపోటీల్లో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. ఆదివారం ప్రారంభమైన ఐనవోలు మల్లన్న జాతర, కొమురవెల్లి జాతరలో ప్రజలు తమ మొక్కులు తీర్చుకోవాడానికి భారులు తీరారు. ముఖ్యంగా రైతులు పండించిన పంటలు ఇండ్లకు చేరడం ఆడపడుచులు ఇండ్లకు రావడం తెలుగు ఇండ్లలో సాంప్రదాయంగా జరుపుకునే ఈ సంక్రాంతి పండుగ సంబరాలు ప్రతి ఇంట్లో చుట్టాలతో, బంధువులతో పల్లెల్లోని ఇండ్లు కిటకిటలాడుతున్నాయి. కాగా ఈ రోజు సంక్రాంతి పండుగ రేపు కనుమ పండుగతో ముచ్చటగా మూడు రోజులు జరుపుకునే సంక్రాంతి సంబరాలు ముగియనున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, పిల్లలు పెద్దలు కైట్ ఫెస్టివల్ జరుపుతూ నింగిలో పతంగులను ఎగురవేస్తూ బంధువులతో జాలీగా గడపడం విశేషం. ముఖ్య ంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేష్, తెలంగాణలో ఈ పండు గను ఘనంగా జరుపు కుంటారు. కోడి పందేలు, ఎద్దుల పోటీలతో లక్షల రూపాయల బెట్టింగ్‌లతో సంబరాలు జరుపుకోవడం విశేషం. కాగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పల్లెల్లో మకర సంక్రాంతి రోజు భోగి పండుగను ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. భోగి రోజు ఆదివారం కావడంతో మల్లన్న కొమురెల్లి దేవుళ్లకు భోనాలు సమర్పించి ఇంటింటా ఘనంగా భోనాల పండుగ జరుపుకున్నారు.



## ముగ్గులపోటీ విజేతలకు బహుమతులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**- వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త-సుబేదారి:*



హన్మకొండ 57వ డివిజన్ సమ్మయ్యనగర్‌లో హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్‌యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై ముగ్గులను వీక్షించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మొదటి విజేత తౌటమ్ మహేశ్వరి, రెండవ బహుమతి విజేత పోతుగంటి సృజన, మూడవ బమమతి విజేత దేవర చంద్రలకు బహుమతులు అందజేయడం జరిగింది. పోటీల్లో పాల్గొన్న వారందరికి కన్సోలేషన్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు జె.సుధాకర్, ఆర్.నర్సింహ, డి. దామోదర్, వై.నారాయణ, టి.వెంకటయ్య, ముగ్గుల పోటీ జడ్జీలు డాక్టర్ విజయలక్ష్మి, డా.ఎన్.రవళి, కో.కన్వీనర్స్ బర్ల అనిల్, ఎస్.పాల్సన్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ నియోజకవర్గ ప్రజలందరికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని అన్నారు. ఈసంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లోనూతన కాంతి తీసుకరావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింభించేలా సకుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలుపుతూ ప్రతీ ఒక్కరికి కూడా సంక్రాంతి శుభాకాంక్షలను తెలియచేశారు.

## గంజాయికేసులో తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తి అరెస్టు

జనగామ టౌన్, జనవరి 14 (ప్రభాతవార్త :



గత మూడు సంవత్సరాలుగా తప్పించుకుని తిరుగుతున్న గంజాయి సరఫరా చేసే వ్యక్తిని అరెస్టు చేసినట్లు జనగామ పోలీసులు తెలిపారు. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ పట్టణంలోని గిర్నిగడ్డ ప్రాంతానికి చెందిన కోల సాయి శివ(22) అనే వ్యక్తి గత మూడు సంవత్సరాల క్రితం నమోదైన గంజాయికేసులో నిందితుడిగా ఉన్న సాయిశివ దొరకకుండా మూడు సంవత్సరాలుగా తప్పించుకుని తిరుగుతున్నట్లు తెలిపారు. కాగా, శనివారం జనగామ పోలీసులు జనగామ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు సాయిశివ పోలీసులను చూసి పారిపోతుండగా అతడిని పట్టుకొని విచారించగా నిందితుడు గంజాయి కేసులో నిందితుడిగా గుర్తించి ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## వైభవంగా శ్రీ గోదాదేవి కళ్యాణం

పాలకుర్తి, జనవరి 14 (ప్రభాతవార్త :

పాలకుర్తి మండలంలోని వల్మిడి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరంగనాయక గోదాదేవి కళ్యాణోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి కళ్యాణాన్ని కనులారా తిలకించి తరించారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులతో ఆలయం సందడిగా మారింది. ఈసందర్భంగా భక్తులక మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈవో బి.లక్ష్మీప్రసన్న ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# చట్టసభల్లో బీసీవాటా సాధించేవరకు పోరాడుదాం

**- ఆలిండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్**

పాలకుర్తి, జనవరి 14 (ప్రభాతవార్త :



దేశానికి స్వాతంత్రం వచ్చి 78ఏళ్ల కాలంలో బీసీలకు ఏ పార్టీలు అధికారంలో ఉన్నా అన్యాయం చేశాయి తప్ప ఏ ఒక్క జాతీయ ప్రాంతీయ పార్టీలు బీసీలను రాజ్యాధికారం వైపు తీసుకెళ్లడంలో ఘోరంగా విఫలమయ్యాయని, దానికి బీసీలే ఆయా పార్టీలకు వెన్నుదండగా నిలుస్తున్నారని, ఇప్పటికైనా చైతన్యవంతమైన చట్టసభల్లో బీసీల వాటాకోసం కొట్లాడుదామని ఆలిండియా ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు నియోజకవర్గ కేంద్ర అన్ని బీసీ సంఘాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడిదల సాంబయ్య అధ్యక్షతన జరిగిన సభలో కమిట చైర్మన్ సాయినరేందర్ మాట్లాడుతూ అనేక రాజకీయ పార్టీలు బీసీలను రాజకీయంగా చైతన్యం కాకుండా అడ్డుకునేందుకు బీపీ మండల కమిషన్ వేసినప్పుడు ఇప్పుడు దేశంలో ఉన్న బీజేపీ మండల కమిషన్‌కు వ్యతిరేకంగా కమాండల యాత్రను చేసి బీసీలను అత్యంత దారుణంగా మోసం చేసిందని ఇప్పుడు అదే బీజేపీ ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపేరుతో బీసీలను విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రాణించకుండా ఉంచేందుకు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నా బీసీ కులాల నాయకులు పసిగట్టకపోవడం అన్యాయం అన్నార. ఇప్పటికైనా జ్ఞానవంతమైన ఆలోచనలతో రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని హిందూ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ తెలిపారు. స్థానిక సంస్థల నుంచి చట్టసభల వరకు బీసీల ప్రాతినిధ్యం కోసం పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందని మేకపోతుల నరేంద్రగౌడ్ అన్నారు. దేశవానయవ్యమైన మహాపాదయాత్రను నిర్వహించేందుకు బీసీ మహనీయుల స్ఫూర్తిని పొందేందుకు ఆయా మహనీయుల విగ్రహాలను సఖి యొక్కస్ఫూర్తిని పొంది రాబోయే కాలంలో బీసీవర్గాలను రాజకీయంగా చైతన్యవంతం చేసేందుకు కృషిచేస్తున్నామని అందుకు పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ నాయకులు అంతా మనమెంతో మనకంత వాటా అనే స్ఫూర్తితో జరిగే బీసీ చట్టసభలో వాటా సాధనకోసం జరిగే ఫోన్‌లో అన్నివర్గాల ప్రజలు అగ్రకులాలలో ఉన్న ప్రజాస్వామిక వాదులు, మేధావులు విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు ఈ మహత్తర పోరాటంలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో చపార్తికుమార్, సంగి వెంకన్న, ఓబీసీ రాష్ట్ర నాయకులు పులి గణేష్, రజకసంఘం జిల్లా నాయకులు ఏదునూరి మదర్, చిట్యాల సమ్మయ్య, మచ్చ సోమయ్య, పోశాల వెంకన్న, కమ్మగాని వెంకటేశ్వర్లు, కారుపోతుల శ్రీనివాస్, వీరమల్ల రాజు, ఎడవెల్లి సోమ పాల్గొన్నారు.

## ఉత్సాహవంతంగా ముగ్గుల పోటీలు

తరిగొప్పుల, జనవరి 14 (ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామంలో కీ.శే.తాటీవరలక్ష్మీ వెంకటయ్య జ్ఞాపకార్థం రెయిన్‌బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ దూదిమెట్ల నరేష్, గ్రామసర్పంచ్ వీరేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సాంప్రదాయాలను మరువకుండా ఇలాంటి పోటీలు నిర్వహించడంపట్ల సంతోషం వ్యక్తంచేశారు. సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలుపుతూ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అరుణ రమేష్, యూత్ అధ్యక్షుడు అంకం రాజు, వార్డుసభ్యులు తాటి శ్రీను, యాదగిరి, అంకం నవ్య, భోగం అనూప్, జొన్నగోని రవీందర్, హరిప్రసాద్, రాజేందర్, అక్తర్, సాంబరాజు, ప్రసాద్, రాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయి

బచ్చన్నపేట, జనవరి 14 (ప్రభాతవార్త :



క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. ఆదివారం మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామంలో జంగిటి విద్యానాథ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఆట పాటలలో సహకరించాలని కోరారు. క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన ప్రథమ బహుమతి ఎ.నరేష్ రూ.5వేలు, ద్వితీయ బహుమతిని ఎ.సాయిరాం రూ.3వేలు అందచేశారు. గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులు

తరిగొప్పుల, జనవరి 14 (ప్రభాతవార్త :



విద్యుత్ నియంత్రికలలో ఉండే రాగివైరును మండలంలో కొద్దిరోజుల నుంచి దుండగులు వరుస దొంగతనాలకు పాల్పడుతు న్నారు. ఇటీవల అబ్దుల్ నాగారంలో దొంగిలించగా శనివారం రాత్రి మండలపరిధిలోని జాలుబాయితండా గ్రామశివారు ముండవార్ వీరన్న వ్యవసాయ పొలంలో, బొత్తలపర్రె గ్రామశివారులోగల జీడిగం సుధాకర్ వ్యవసాయ భూమిలోగల ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైరును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు విద్యుత్‌శాఖ ఏఈ నాగేందర్ తెలిపారు. దొంగిలించిన కాపర్ వైరు విలువ రూ.40వేల వరకు ఉంటుందన్నారు. కాగా, ఈసంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకుని విచారించి కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.

## గీత కార్మికులందరికి బైక్‌లు ఇవ్వాలి

తరిగొప్పుల, జనవరి 14 (ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలతోపాటు ప్రత్యేకంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని కల్లుగీత కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఆదివారం తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ తరిగొప్పుల మండలకేంద్రంలో అధ్యక్షుడు తాళ్లపల్లి పోషయ్య ఆధ్వర్యంలో జరగగా స్థానిక ఎస్ఐ దూదిమెట్ల నరేష్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య మాట్లాడుతూ 2003-04సంవత్సరంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం కోటివరాల కింద రాష్ట్రంలో 439గ్రామాలకు ఇచ్చిన భూమిని సొసైటీలకు ఫెన్సింగ్ చేయించాలని, ఆ భూమిలో తాటి, ఈత, జీలుగు ఖజ్జూర తదితర కల్లునిచ్చే పొట్టిచెట్లను నాటి కల్లుగీత వృత్తిని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న జిల్లాగా పేరుపెట్టాలని, గీతకార్మిక వికలాంగులకు లక్షరూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, మెడికల్ బోర్డు విధానం తొలగించాలని, లైసెన్సు ఉన్న కల్లుగీత కార్మికుడు వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగిన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, పెన్షన్ ప్రస్తుతం ఇస్తున్న గీతకార్మికులతోపాటు 50సంవత్సరాలు నిండిన ప్రతీ గీత కార్మికుడికి రూ.4వేలు చేయూత పెన్షన్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రతీ గ్రామానికి 5ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని లేనిచో కొనివ్వాలని, జనగామ జిల్లాకేంద్రంలో నీరా తాటి ఉత్పత్తుల కేంద్రం పెట్టి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని కోరారు. కేజీకెఎస్ కమిటీ సభ్యులు జొన్నగోని శ్రీనివాస్, టీజీఏస్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు జాగీర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన పాడిపశువుల అందాల పోటీలు







**నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త**

స్థానిక నర్సంపేట పట్టణంలోని ఆదివారం రోజున జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ బాలుర పాఠశాల ప్రాంగణంలో శాంతిసేన రైతు సంఘం నర్సంపేట ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ రకాల పాడిపశువుల అందాల పోటీలకు పలు గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనగా జోడిఎడ్లు, ఆవు, గేదె, గొర్రెపోతు, మేకపోతు, కుక్క, దూడ, రకరకాల కోడిపుంజులు, కుందేళ్లు, తాబేళ్లు, బాతులు, 300 పై చిలుకు ఉచిత రసీదు పొంది అందమైన అలంకరణలో తీసుకురాగా ప్రాంగణం కిక్కిరిసిపోగా న్యాయ నిర్ణేతలు వారి వారి ప్రతిభను బట్టి ఉత్తమ విజేతలుగా నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడి పశుసంవర్ధక శాఖ నర్సంపేట బి.నర్సింహారెడ్డి, స్థానిక ఎస్ఐ ఎస్ రవికుమార్‌లు పాల్గొన్నారని శాంతి సేన రైతు సంఘం గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి తెలియజేశారు. అందాల పోటీ విజేతలుగా పాడి పశువుల జంతు పక్షుల ప్రథమ బహుమతి, ద్వితీయ తృతీయ వి.సురేందర్, రాదారపు రాజన్న, పాలాయి. ప్రవీణ్, కొత్త హరీష్‌రెడ్డి, బహుమతులు దాతలు కీర్తిశేషులు, బత్తుల మల్లయ్య జ్ఞాపకార్థం బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, కీర్తిశేషులు ఎర్ర రాంచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఎర్ర వేణు, పులిగిల్ల సంధ్య, యాదగిరి, కీర్తిశేషులు చిలువేరు చీరలు జ్ఞాపకార్థం కుమారులు దూపటి ఆనంద్‌లు ఉండగా విజేతలు సాదుల ముత్తిలింగం ఓరంకి వెంకటేశ్వర్లు, జటంగి కుమారస్వామి, జె.స్వామి, వేల్పుల విక్రం, జి.అవినాష్, రమేష్, ఇంద్ర అభిలాష్, బి.వెంకటరెడ్డి బాషా కృష్ణ సలాం అభినయ్, నర్సంపేట, చెన్నారావుపేట, ఖానాపురం, దుగ్గొండి, నెక్కొండ, నల్లబెల్లి మండలాల నుండి రైతులు పాల్గొనగా అన్నదానం నిర్వహించిన దాతలు కీర్తిశేషులు పెద్ద రాజిరెడ్డి, జ్ఞాపకార్థం పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు లింగాల విజయ్‌కుమార్, తౌడు వెంకట్‌నారాయణ, విజయలక్ష్మి గెలుపొందిన విజేతలకు షీల్డ్ దాతలుగా నగదు రూపాయలు రైతులు ఉత్సాహంగా పాల్గొని పాడిపశువులకి ఉచితంగా మందుల పంపిణి వరంగంటి ప్రభాకర్ చేయగా పశుసంవర్ధ శాఖ ఏడి నరసింహారెడ్డి మాట్లాడుతూ పశు సంపదయే దేశ సంపద దేశ అభివృద్ధికి పాడిపశువులే మూలం అఇన అన్నారు. అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి మాట్లాడుతూ గత 40 సంవతసరాలుగా అధిక బరువుతో పరుగు పందెంలో పాల్గొంటూ పశువుల ఇబ్బందులు గమనించి అందాల పోటీ నిర్వహణ జరుగుతుందని, శాంతి సేన రైతు సంఘం పూర్తి బాధ్యతతో స్వచ్ఛందంగా ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాకోబురెడ్డి, యుగేందర్, గంప రాజేశ్వర్, ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి కార్యదర్శి తౌటి వెంకటనారాయణ, ముఖ్య సలహాదారులు చిలువేరు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, పుల్లూరి చిన్న, రవి, చింతల సాంబరెడ్డి, చిమ్మని స్వామి, మండల సారంగం, బోయిన విజేందర్, బోయిని లక్ష్మినారాయణ, గిరబోయిన సురేష్, తౌడు శ్రీకాంత్, తవిటి ప్రభాకర్, పెండ్యాల రమేష్, రుద్రారం శివకుమార్, నారాదాసు వెంకటేష్, కల్వచర్ల రామాంజనేయులు, నామాల సత్యనారాయణ, డా.ఈగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్‌సి పెద్దన్నకు విప్లవ జోహార్లు



**నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త**

ఏఐటియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు అనంతపురం జిల్లాలో సుదీర్ఘకాలం ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ పెద్దన ఆదివారం వేకువన 2గంటలకు గుండెపోటుతో మరణించారు. సిపిఐఎంఎల్ నర్సంపేట జోనల్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద జోహార్లు అర్పించారు. అనంతరం ఏఐఎఫ్‌టియూన్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేషం మాట్లాడుతూ పెద్దన్న యువకునిగా తరిమెల నాగిరెడ్డి సారథ్యంలో పనిచేయడం మొదలెట్టారని ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిగా ప్రజా ఉద్యమం కోసం కృషి చేశారన్నారు. అనంతపురం పట్టణంలో ఇండ్లులేని పేదలకు యువజన కాలనీతో మొదలుకొని స్టాలిన్ రజక నగర్, మండ్ల సుబ్బారెడ్డి(ఎంఎస్)నగర్ వరకు వేలాది మందికి ఇంటి వసతి కల్పించారన్నారు. ఎన్‌జీవో నాయకునిగా ఉద్యోగుల హక్కుల సాధన కసం కృషి చేశాడన్నారు. పంచాయతీ రాజ్ డిపార్మెంట్‌లో పంప్ మెకానిక్‌ల రాష్ట్ర సంఘాన్ని తెలుగు గంగ హెచ్ఆర్ వర్కర్స్ యూనియన్‌లను సారథ్యం వహించారన్నారు. ఆయన లేని లోటు విప్లవోద్యమానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు ఈర్లపైడి బొర్ర ఆనంద్, ఈరెల్లి రామచందర్, పీవోడబ్ల్యూస్త్రీ సంఘటన రాష్ట్ర కార్యదర్శి మోడెం శ్రీలత, రైతు కూలీ సంఘం ప్రజాసంఘాల నాయకులు శివరాత్రి కుమారస్వామి, ఈర్ల అనిల్‌కుమార్, భూనగిరి రామ్మూర్తి, కడారి సురేష్, ఈర్ల అజయ్, మదు, గుర్రాల శంకర్, నూకలమర్రి మహేందర్, గొర్రె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో మోకుదెబ్బ క్యాలెండర్ ఆవిష్కరణ



**నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని పాపన్న సెంటర్ శ్రీ సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహం వద్ద ఆదివారం గౌడజనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోకుదెబ్బ జేట్ వర్కిర్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలు అమలు చేయాలన్నారు. కల్లుగీత కార్పొరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించి, 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు అడ్డంకిగా ఉన్న మెడికల్ బోర్డు ఎత్తివేయాలని ఆయన పేర్కొన్నారు. గీత కార్మికులకు రైతులబంధు మాదిరిగా గీత బందు ప్రకటించాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ నాయకులు సోల్తి సారయ్యగౌడ్, కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్, నాయకులు గొడిశాల సదానందంగౌడ్, గంప రాజేశ్వర్‌గౌడ్, రామగోని సుధాకర్‌గౌడ్, బూర వేణుగౌడ్, శీలం వీరన్నగౌడ్, మచ్చిక రాజుగౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, మచ్చిక నర్సయ్యగౌడ్, ఆరెల్లి శ్రీనివాస్‌గౌడ్, పంజాల వెంకట్‌గౌడ్, బోడిగె మల్లేషంగౌడ్, మాచర్ల దేవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించుకున్న దుగ్గుండి చిన్నారి



**దుగ్గొండి, జనవరి 14, ప్రభాతవార్త**

"భారత్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాచీన కూచిపూడి నృత్యంతో గిన్నిస్ వరల్డ్ రికార్డులో దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పోలోజు రఘు మూర్తి, లావణ్యల కుమార్తె శ్రీవర్ష చోటుసంపా దించు కున్నట్లు ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ పసుపులేని సరిత పేర్కొన్నారు. కూచిపూడి కళావైభవం పేరిట లార్జెస్ట్ కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. స్టేడియం నలూమూలల సుమారు ఏడు నిమిషాల పాటు కళాకారులు నృత్యం చేస్తూ అలరించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సాధించినందుకు గురువు పసుపులేటి సరితశ్రీనివాస్ అభినందించారు. అదేవిధంగా కూచిపూడి నాట్య ప్రారంభిక విభాగం-1 పరీక్ష ప్రాక్టికల్‌లో ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమన్నారు.




## వైభవంగా గోదాకళ్యాణ వేడుకలు



**చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి గోదా కళ్యాణ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు గ్రామంలో జాతర వేడుకలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్ గంగా దంపతులు, ఉపసర్పంచ్‌లు, బూరుగు రాజశేఖర్ కుటుంబ సభ్యులు, వార్డు సభ్యులు చీకటి రాజు స్వాతి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వేదపండితులు సముద్రాల సుదర్శణ చార్యులు, రమణాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఇందుకు భక్తులు తరళివచ్చి కళ్యాణ వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ శ్రీనివాస్- శ్రావణ్ దంపతులతో పాటు వెంకటేష్, రాకం వేణు, అనుముల అశోక్, కడగండ్ల యాకయ్య, తాడెం ప్రభాకర్, చీకటి వెంకన్న, మాదారపు రంజిత్, పులి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పంపల్లి గ్రామంలో కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు ఫౌండేషన్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎండి.బాషుమియా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ప్రతిభను చాటుకునేందుకు క్రీడలు, ఎంతగానో దోహదపడుతాయన్నారు. అంతేగాక శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అందె వెంటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు వట్టె తిరుపతిరెడ్డి, వట్టె శ్రీనివాస్‌రెడ్డి, పెండ్లి ప్రభాకర్, పులి హరీష్, ఊడ్గుల రాజు, పరికి మధూకర్, పోగుల అశోక్, పప్పు శ్రీపాల్, బొమ్మెర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త**

చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్‌నగర్ కాలనిలోని ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యం, సామాజిక సేవకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి సహకారంతో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సుమారు 50మంది మహిళలు ఈ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లో దిగి ఉన్న నైపుణ్యం వెలుగులోకి వస్తుందన్నారు.కాగా ఉప్పునూతుల రాజు, వాకటి విక్రమ్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ప్రకాష్, బారపాక నవీన్, ప్రధాన కార్యదర్శి జంగిలి అజయ్, వ్యవస్థాపక అధ్యక్షులు సాదు నర్సింగరావు, జంగిలి కిరణ్, మందుల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఘనంగా భోగి వేడుకలు

## అలరించిన రంగవల్లులు

**భూపాలపల్లి, జనవరి14, (ప్రభాతవార్త)**



భోగి పండుగ పర్వదినంను పురస్కరించుకొని ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటా రంగ రంగుల రంగవల్లులు, ముగ్గులు వేసి తమ సంబరాలను చేసుకున్నారు. చిన్నారులు పతంగిలను ఎగురవేశారు. ఇంటింటా పిండి వంటలు చేసి పండగ ప్రాశస్త్యంను చాటారు. కొంత మంది తమ ఇళ్ల ముందు భోగి మంటలు వేయటం జరిగింది. మహిళలు, చిన్నారులు సైతం తమ ఇంటి ముందు పలురకాల రంగులతో ముగ్గులను వేశారు. భోగి అనగానే మనకు గుర్తోచ్చేది భోగి మంటలు. భోగం నుంచి భోగాలను మహేశ్వరుడి నుంచి జ్ఞానంను, విష్ణువు నుంచి మోక్షాన్ని కోరి పొందాలన్నది భావం. బుద్ధిని వృద్ధి చేసుకోవటం అనేది సంక్రాంతి పండుగలోని అంతర్యం. అందుకే ఈ రోజున బుద్ధికి ఆదిదేవత అయిన సూర్యున్ని ఆరాదించాల్సిన రోజుగా నిర్ణయిస్తారు. పెద్దలు ఈ శుభగడియల్లో పూజలు చేసి పూజాలు, దానలు చేస్తే పుణ్యం కలుగుందని భావన. భారత సంస్కృతికి, సనాతన ధర్మానికి మూలమైన వేదాలు, శాస్త్రాలు. భూపాలపల్లి పట్టణంలోని రెడ్డికాలనీలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకున్నారు.

## భూపాలపల్లి ఏఎంసీ పాలకవర్గం రద్దు

**భూపాలపల్లి, జనవరి14, (ప్రభాతవార్త)**

భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రస్తుత పాలకవర్గంను రద్దు చేస్తూ వ్యవసాయ మరియు సహకార శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. పోలుసాని లక్ష్మీనర్సింహారావు అధ్యక్షతన ప్రస్తుత పాలకవర్గంను రద్దు పరుస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొత్త పాలకవర్గం నియామకం జరిగేంతవరకు వరంగల్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పాలకుర్తి ప్రసాదరావు పర్సన్ ఇంచార్జీగా నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ఉత్తర్వులు జారీ చేయగా ఈనెల 13న పర్సనల్ ఇంచార్జీ బాధ్యతలు స్వీకరించారు.

## అయోధ్య రాముల వారి అక్షింతల పంపిణీ

**రేగొండ, జనవరి 14, (ప్రభాతవార్త)**



అయోధ్య రాముల వారి అక్షింతలను మండలంలోని దుంపిల్లపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా పంపిణీ చేశారు. ఆదివారం భోగి పండుగ కావడంతో అక్షింతల కార్యక్రమం గ్రామంలో ఎంతో ఆకర్షణీయంగా సాగింది. సర్పంచ్ విజయ్ టెంకాయ కొట్టి కార్యక్రమం ప్రారంభించగా గ్రామ ఉపసర్పంచ్ నీరటి రంజిత్ తలపై అక్షింతలు మోస్తూ ముందుకు సాగారు. గ్రామ పెద్దలు, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా హనుమాన్ భక్త మండలి వారు గ్రామస్థులకు అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, రమణయ్య, గ్రామ పెద్దలు రాజిరెడ్డి, రాజు, రవి, సంతోష్, శ్రీను, జంపయ్య, లింగయ్య, యువకులు వినీల్, మహేందర్, దేవేందర్, రాజేష్, రాజు, ప్రశాంత్, సైలాని బాబా తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా గోదాదేవి రంగనాదుల కళ్యాణ మహోత్సవం

**-కళ్యాణ క్రతువులు నిర్వహించిన ఎస్సై దంపతులు**


**-భారీగా తరలి వచ్చిన భక్తజనం**

**గణపురం, జనవరి 14, (ప్రభాతవార్త)**

మండలకేంద్రంలోని శ్రీ పట్టాభి సతీరామచంద్రస్వామి దేవాలయంలో నేత్రపర్వంగా గోదాదేవి, రంగనాథుల కళ్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. వేద పండితులు గోవర్ధన దుర్వాసచార్యులు, శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో గణపతి హనుమాన్ పూజలతో కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గణపురం ఎస్సై మచ్చ సాంభమూర్తి సుచరిత దంపతులు కళ్యాణ క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. గోదాదేవి, రంగనాథుల కళ్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈకళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ ఛైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, లలిత మార్త రమణయ్య దంపతులు, శ్రీరామ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై రవికుమార్

**రేగొండ, జనవరి 14, (ప్రభాతవార్త)**



రేగొండ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా ఎన్.రవికుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ రవికుమార్ భూపాలపల్లి పిసిఆర్ నుండి రేగొండకు బదిలీపై వచ్చారు. గతంలో బెల్లంపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘీక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

## సైకో దాడిలో మహిళ మృతి

**రేగొండ, జనవరి 14, (ప్రభాతవార్త)**



పది రోజుల క్రితం జిల్లాలో సంచలనం సృష్టించిన సైకో దాడిలో గాయపడిన మహిళ ఆదివారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన కంచరకుంట్ల రాజిరెడ్డి ఈనెల 5వ తేదీన అర్ధరాత్రి తన తల్లి హైమ, పక్కింటి మహిళ ఊకంటి జ్యోతి(తిరుపతక్క)లపై రోకలితో దాడిచేశాడు, దీంతో అతని తల్లి అక్కడికక్కడే మృతి చెందగా ఊకంటి జ్యోతికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా తీవ్ర గాయాలతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన ఊకంటి జ్యోతి(45) వరంగల్‌లోని ఎంజిఎంలో ఆదివారం రోజున మృతి చెందినట్లు ఎస్సై రవి కుమార్ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, భర్త రవీందర్ రెడ్డి ఉండగా 10నెలల క్రితం చిన్న కుమారుడు మరణించాడు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా డిఎస్పీ అద్దూరి రాములు ఆధ్వర్యంలో ఐదుగురు ఎస్సైలు, పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## గాయపడిన బాధితునికి ఎమ్మెల్యే పరామర్శ

**రేగొండ, జనవరి 14, (ప్రభాతవార్త)**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితున్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. మండలంలోని జోగయ్యపల్లి గ్రామానికి చెందిన మిడిమిళ్ల దేవేందర్ కుమారుడు తరుణ్ హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. ద్విచక్ర వాహనంపై హస్టల్లో నుండి కాలేజీకి వెళ్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి గాయాలపాలయ్యాడు. ఆదివారం ఎమ్మెల్యే తరుణ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారివెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# అంబేద్కర్ యూనివర్శిటీలో డిగ్రీ, పీజీ అడ్మీషన్లు

**ఎడ్యుకేషన్ డేయూ, జనవరి 14 (ప్రభాతవార్త) :** డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ పరిధిలో డిగ్రీ మొదటిసంవత్సరం అలాగే పీజీ మొదటి సంవత్సరం కొరకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు హన్మకొండలోని యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, యూనివర్శిటీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 31వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అడ్మిషన్ల కొరకు ఏదైనా టీఎస్ ఆన్‌లైన్ లేదా మీసేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని, వెరిఫికేషన్ కొరకు ఏ అధ్యయన కేంద్రంలో అడ్మిషన్ తీసుకుంటారో ఆ అధ్యయన కేంద్రానికి వెళ్లి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. అలాగే ఏదైనా మీసేవా కేంద్రాలలో లేదా టీఎస్ ఆన్‌లైన్ సెంటర్లలో ఫీజు చెల్లించి రశీదులు పొందాల న్నారు. దరఖాస్తు ఫారం అధ్యయన కేంద్రంలో సమర్పించాలన్నారు. పూర్తి వివరాల కొరకు యూనివర్శిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ హన్మకొండ, సీకెఎం డిగ్రీకాలేజీ వరంగల్, ఆదేవిధంగా పరకాల, నర్సంపేట, మహబూబాద్, తొర్రూరు, భూపాలపల్లి, జనగామ, ములుగు, ఏటూరు నాగారం జిల్లాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ అధ్యయన కేంద్రాలను సందర్శించవచ్చునని సూచించారు.

**– ఈనెల 17వరకు డిగ్రీ పరీక్ష ఫీజుకు గడువు...:**

డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ వారి డిగ్రీ రెండవ సంవత్సరం, మూడో సెమిస్టర్ అలాగే డిగ్రీ మూడవ సంవత్సరం వారి ఐదవ సెమిస్టర్ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించుటకు ఈనెల 17న ఆఖరి తేదీ అని రూ.500 అవరాధ రుసుముతో ఈనెల 23తేదీ వరకు ఉన్నట్లు పేర్కొన్నారు. పరీక్ష ఫీజును ఏదేని టీఎస్ ఆన్‌లైన్ సెంటర్ లేదా మీసేవ కేంద్రాల్లో కానీ చెల్లించి రశీదును పొందాలని సూచించారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి ఫీజులు చెల్లించాలని పేర్కొన్నారు.

**– పీజీ రెండు స్పెల్ పరీక్షల హాల్‌టికెట్లు అందుబాటులోకి...:**

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ పరిధిలో బీఎల్ఐఎస్‌సీ, ఎంఎల్ఐఎస్‌సి, పీజీ విద్యార్థులకు సంబంధించిన స్పెల్–2 పరీక్షలు ఈనెల 17 నుంచి జరిగే పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులో వచ్చాయని పేర్కొన్నారు. పరీక్షల హాల్‌టికెట్ల కొరకు యూనివర్శిటీ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యు బీఆర్ఏఓయూ. ఆన్‌లైన్.ఇన్ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

**– ఈనెల 31వరకు ట్యూషన్ ఫీజు చెల్లింపు గడువు...:**

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ పరిధిలో డిగ్రీ రెండో సంవత్సరం మూడో సంవత్సరం అలాగే పీజీ రెండో సంవత్సరం ట్యూషన్ ఫీజు చెల్లించుటకు గడువు తేదీని పొడిగించినట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 31వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎవరైనా ఫీజులు చెల్లించని వారు ఉంటే ఆన్‌లైన్ సెంటర్‌లో కానీ లేదా మీసేవా కేంద్రాలలో ఫీజులు చెల్లించి రశీదును పొందాలని సూచించారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి ఫీజు చెల్లించాలని సూచించారు.

# అత్యంత వైభవంగా గోధారంగనాథుల కళ్యాణం

**గార్ల, జనవరి14 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయం, మండల పరిధి సీతంపేట రామాలయంలో ఆదివారం ఉదయం అంగరంగ వైభవంగా శ్రీగోదారంగనాధుల కళ్యాణం మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. జిల్లాలోనే చరిత్ర ప్రసిద్ధి గాంచి దేశంలోనే అరుదుగా కనిపించే శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగాను సిరి సంపదలను కటాక్షించే సుందర మూర్తులు శ్రీగోదా రంగనాధులు మండల కేంద్రంలో కొలువైనారు. ధనుర్మాసోత్సవాలలో భాగంగా శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు, నిత్యం స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేకపూజలు అర్చనలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. భోగి పర్వదినాన శ్రీగోదాలక్ష్మీనారాయణ స్వామికి కళ్యాణం జరిపించడం ఆనవాయితీ. రంగు రంగుల పూలతో ఆలయంలోని కళ్యాణ మండపాన్ని సుందరంగా అలంకరించినారు. మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పద్మావతి దంపతులు, బనుకు శ్రీనివాస్ యాదవ్ ప్రమీల, మాటేటి హరిప్రసాద్ పద్మజ, కాండూరి రామానుజాచారీలు శ్రీమతి, కొదుమూరి సీతరాములు శోభారాణి, కాండూరి శ్రావణ్‌కుమార్ చారీలు గాయత్రి జ్యావల్లి, కాండూరి శేషాచార్యులు వాణి, వడ్డె ఉదయ్‌కుమార్ నాగరాణి, దంపతులు, తొలుత కాండూరి శ్రవణ్‌కుమారాచారీలు గాయత్రి జ్యావల్లి దంపతులు, 50వేల రూపాయల విలువ చేసే బంగారు గాజులు అమ్మవారిఇక సమర్పించి కళ్యాణ ఘట్టంలో పీఠలమీద కూర్చోని



అమ్మవారికి భక్తి శ్రద్దలతో పట్టువస్త్రాలు సమర్పించినారు. అర్చకులు తొలుత అమ్మవారికి, స్వామివారికి అభిషేకం జరిపించి, నూతనపట్టు వస్త్రాలు సమర్పించి గజమాల పూలదండలతో అలంకరించి భక్తుల జయ జయద్యానాల మధ్య అమ్మవారిని కళ్యాణమండపంలోకి వేంచేపుచేశారు. వేధమంత్రాలు, భక్తుల గోవిందా నామస్మరణతో ఆలయం మారు మ్రోగింది. కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు వేదమంత్రాలు నడుమ గోదారంగనాథులకు విక్షేసకపూజ, కంకణధారణ, కన్యాదానంచేసి జిలకరబెల్లం ఉంచుతు మేళతాళాలతో కళ్యాణతంతు ముగించారు. గత 25సంవత్సరాలు బూడిద అరుణ్‌గౌడ్, రాణి దంపతులు ఆనవాయితిగా స్వామి వారికి ప్రసాదాలను సమర్పించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం స్వీకరించారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం రాంబాబు, టిటిడి దేవస్థాన ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, వేమిశెట్టి శ్రీనివాస్, పబ్బిశెట్టి రంగారావు, భక్తజన భజనమండలి జక్కుల పాండురంగారావు, అనంతకుమారి, సుదర్శనరావు, అధికసంఖ్యలో మహిళలు, భక్తులు తదితరులున్నారు.



సీతంపేట రామాలయంలో గోదారంగనాధుల కళ్యాణం:
ప్రతియేటా ఆయవాయితీగా మండల పరిధి సీతంపేట రామాలయంలో అర్చకులు తిరునగిరి యాదగిరిస్వామి స్వామివారికి, అమ్మమవారలకు అభిషేకాలు జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల పూలతో వైభవంగా అలంకరించిన కళ్యాణ మండలపంలోకి వేంచేపుచేశారు. సీతంపేట సర్పంచ్ బాణోత్ లావణ్య శ్రీనివాస్ దంపతులు, కురుకుంట్ల కిషోర్ సుజాత దంపతులు, బాల్‌సింగ్ సిరి దంపతులు పట్టువస్త్రాలు, పూలమాలలు సమర్పించగా సన్నాయి మేళతాళాల నడుమ వేదమంత్రోత్సరణాలతో అర్చకులు గోదారంగనాధుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. భక్తులు కమనీయంగా జరిగిన కళ్యాణాన్ని కనులార వీక్షించి పునీతులైనారు. అనంతరం అత్యధికంగా పాల్గొన్న భక్తులు తీర్థప్రసాదాలు, అన్నదానం స్వీకరించారు. ఈకార్యక్రమంలో వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, ఉప్పల హరీష్ సాయి అనుప్రియ, సాయిశ్రావణి, సాయిమణికంఠ, ప్రముఖులు, పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పేదలను అభివృద్ధి చేయడమే కర్తవ్యం



**మరిపెడ,జనవరి14,ప్రభాతవార్త**
పేదలను అభివృద్ధి చేయడమే మా కర్తవ్యం అని వాసవిక్లబ్ మండల అధ్యక్షుడు గర్రెపల్లివెంకన్న అన్నారు. ఆదివారం మున్సిపాలిటికేంద్రంలో సంక్రాంతి పండుగలో భాగంగా భోగిపండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతి కారంపుడిఅరుణ, ద్వితీయ బహుమతి దోమల దివ్యవాణి, తృతీయ బహుమతి తల్లాడ స్రవంతి, కన్సోలేషన్‌బహుమతులు కారంపుడి స్రవంతిలకు కుక్కర్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూకులమత బేధాలకు అనుగుణంగా పార్టీలకతీతంగా వాసవిక్లబ్ ఆధ్వరనయంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడమే మా ప్రధానకర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరి విజయ్‌కుమార్, ట్రెజరర్ వి.కిరణ్, వి.నాగేశ్వర్‌రావు, వి.భరత్, భద్రయ్య, నాగేశ్వర్‌రావు, దిలీప్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతే కాంగ్రెస్ ధ్యేయం



**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి14,ప్రభాతవార్త**
జాతీయ సమైక్యతే కాంగ్రెస్ ప్రధాన ధ్యేయం అని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు, బిసి సంక్షేమసంఘంరాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు అన్నారు. ఆదివారం బోగి,సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొనిభారత్ జోడోయాత్రయకు సంఘీభావంగా జోడోయాత్ర పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మలిదశ జోడోన్యాయ్‌యాత్ర దేశ సమగ్రతకు, ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అనిఅభివర్ణించారు. ఈ రోజు మణిపూర్ రాజధాని ఇంఫాల్ నుండి రాహుల్‌గాంధీ యాత్ర ప్రారంభించినట్లుతెలిపారు. ఈ యాత్ర 15రాష్ట్రాల మీదుగా 100అసెంబ్లీ స్థానాల గుండా 66రోజుల పాటు యాత్ర సాగి మార్చి 20న ముంబైలో ముగుస్తుందని అన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, అవినీతి,నిత్యవసర వస్తువుల పెరుగుదల తదితర అంశాలపై దేశప్రజలను జాగృతం చేస్తారని అన్నారు. నేర, అవినీతిరహిత భావిభారతం కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర విజయవంతం కోసం ప్రతి కార్యకర్తచేయిచేయి కలిపి ఐక్యతతో కదం తొక్కాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా భోగి పండుగ వేడుకలు

**మరిపెడ,జనవరి14,ప్రభాతవార్త**



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు ఆదివారం భోగి వేడుకలనుఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయబద్ధంగా మహిళలు ఉదయాన్నే నిద్రలేచి భోగి మంటలువేసుకొని ఇంటిల్లిపాది తలంటు స్నానాలు ఆచరించి నూతన







వస్త్రాలు ధరించి పిండివంటలు చేసుకొని పరమన్నం వండుకొని అంగరంగ వైభవంగా భోగి వేడుకలు నిర్వహించుకున్నారు. స్థానిక రామాలయంలోప్రత్యేక పూజలు చేశారు. ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో, పిల్లాపాపలతో, పాడిపంటలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.



## క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయి



**మహబూబాబాద్,జనవరి14,ప్రభాతవార్త**
క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని సేవాలాల్‌సేన జాతీయ కోర్‌కమిటీ సభ్యులు ధరావత్‌మోతీలాల్‌నాయక్ అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని శనిగపురం శివారు గుండ్లబోడుతండాలోగత 3రోజులుగా నిర్వహిస్తున్న షటిల్‌టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి ఆదివారం బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి ధరావత్ కళ్యాణ్‌రామ్, శ్రీనివాస్‌నాయక్ టీం గెల్చుకున్నారు. ద్వితీయ బహుమతిని సేవాలాల్‌వెంకన్న, వంశీకృష్ణనాయక్‌లు గెల్చుకున్నారు. అనంతరం మోతీలాల్‌నాయక్ మాట్లాడుతూ గ్రామీణ తండాలల్లోక్రీడలను ప్రోత్సహించాలన్నారు. క్రీడలు మానసిక ఆనందాన్ని, శారీరక ధృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. ప్రతి ఒక్కరు క్రీఢాస్ఫూర్తిని కలిగిఉండాలన్నారు. సేవాలాల్‌సేన క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, మానుకోటలో ఇండోర్‌స్టేడియంఏర్పాటు చేసేలా ఎమ్మెల్యే కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్ననాయక్, రాజునాయక్, బన్సిలాల్‌నాయక్,లింగన్ననాయక్, రవికుమార్, రాజు,రమేష్,హతిరామ్, శంకర్‌నాయక్, కళ్యాణ్‌రామ్, తండాపెద్దలు, యువకులుతదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ముగ్గుల పోటీలు

**మహబూబాబాద్,జనవరి14,ప్రభాతవార్త**
మకరసంక్రాంతి పర్వదినం సందర్భంగా మున్సిపాలిటి పరిధిలోని 13వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు.మహిళలు తీరొక్క ముగ్గులు వేసి చూపరులను ఆకట్టుకున్నారు. బసవన్నలు, గొబ్బెమ్మలు, పతంగులు, దేవతల,శాంతిపావురం, నెమలి తదితర అనేక రకాల ముగ్గులు వేశారు. మహిళలు పలు రూపాల్లో వేసిన ముగ్గులు మకరసంక్రాంతి పండుగను ఇనుమడింపచేయడమే గాక ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లోఉత్తమ ప్రతిభ కనభర్చిన మహిళలు మొదటి బహుమతి పమ్మి ప్రభావతి, ద్వితీయ బహుమతి డి.స్వాతి,



తృతీయ బహుమతి యం.అరుణలు గెల్చుకోగా వారికి నగదుతోపాటు, మెమోంటోలు అందజేశారు.

# వెలుగులోకి రావడానికి పోటీలు తొడ్పడుతాయి : ఎస్సై క్రాంతి కిరణ్

## మహిళలకు ముగ్గులు, తాడు గుంజుడు పోటీలు

నెల్లికుదురు,జనవరి 14, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరిలో ఏదో విదమైన నైపుణ్యాలు ఉంటాయని,వారిలో ఉన్న నైపుణ్యాలు వెలుగులోకి తీసుకరావడానికి ఇలాంటి పోటీలు తొడ్పడుతాయని స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు.ఆదివారం సంక్రాంతి పండుగను పురష్కరించుకుని మండల కేంద్రానికి చెందిన మున్నూరుకాపు యువత సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయ



ఆవరణలో మహిళలకు ముగ్గులు,తాడు గుంజుడు పోటీలను నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై హజరై స్థానిక ఎంపిటిసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, పోటీలకు భహుమతులు ప్రధానం చేసిన




వాసవిక్లబ్ సిల్వర్‌స్టార్ కెసిజిఎఫ్ అన్నపూర్ణ తొర్రూరు నిర్వాహకులు తోపాటు పలువురు స్థానికులతో కలిసి ప్రారంభించారు.కాగ ఈ పోటీల్లో ఉత్సహంగా మహిళలు పోటీలను తిలకించడానికి,పోటీల్లో పాల్గొనడానికి వందల సంఖ్యలో విచ్చేశారు. ముగ్గుల పోటీల్లో మహిళలు అద్భుతమైన నైపుణ్యాలతో సంక్రాంతి పండుగ సందేశాన్ని ఇచ్చే ముగ్గులతోపాటు పలు రకాల ముగ్గులు తోటి మహిళలను ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వహించిన తాడు గుంజుడు పోటీల్లో నువ్వా..నీనా..అనే రీతిలతో 10టీములతో ఉత్కంఠమైన పోరుతో రెండు టీంలు మొదటి,ద్వితీయ బహుమతులు గెలుచుకున్నాయి. కాగ ముగ్గుల పోటీలో మొదటి బహుమతి పులి అనిత,ద్వితీయ బహుమతి పులి శారధ,తృతీయ బహుమతి పులి మమత,ప్రత్యేక బహుమహతి మద్ది జ్యోతి,తాడు గుంజుడులో మొదటి బహుమతి సలుగు కల్పన టీం,ద్వితీయ బహుమతి బత్తిని అనిత టీంలు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ సిల్వర్‌స్టార్ కెసిజిఎఫ్ అన్నపూర్ణ తొర్రూరు అధ్యక్షులు మచ్చ సురేష్,ఉపాధ్యక్షులు గుండ శ్రవణ, కార్యదర్శి రేణికుంట్ల విశ్వప్రసాద్,క "శాధికారి రేపూరి శ్రీనివాస్,అశోధ బాస్కర్, మున్నూరుకాపు యువత సంఘం అధ్యక్షులు సలుగు వీరేష్,గౌరవ సలహాదారుడు మద్ది వినోద్ కుమార్,ఉపాధ్యక్షులు నల్ల రమేష్, కార్యదర్శి పులి సుభాష్,కోశాధికారి నిమ్మకాయల రాంబాబు,సహాయ కార్యదర్శి ఆకుల బాబ్జీతోపాటు సంఘం సభ్యులు,పలువురు మున్నూరు కాపులతోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## తారసింగ్‌బావిలో సంక్రాంతి సంబురాలు

నెల్లికుదురు,జనవరి 14, ప్రభాతవార్త



మండలంలోని హనుమాన్ నగర్ తారసింగ్ బావిలో ఆదివారం మహాదేవ పౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాగంగా ఆదివారం సంక్రాంతి సంబురాలను పురష్కరించుకుని వివిద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం కల్చరల్ కార్యక్రమాల్లో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందచేశారు.ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ....మహాదేవ పౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యం పేదవారికి సహాయం చేయాలనే లక్ష్యంతో ఈ పౌండేషన్‌ను నెలకొల్పినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుగులోతు సురేష్ నాయక్,రాము నాయక్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు యాకుబ్‌నాయక్, వెంకన్న, మురారి, సంతోష్, అశోక్,లింగ నాయక్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా భోగ భాగ్యాల భోగి సంబురాలు

గార్ల, జనవరి14 ప్రభాతవార్త:



కష్టాలను భోగిమంటలలో ఆహుతై కొత్త ఆశల కిరణాలు ప్రతి ఒక్కరి జీవితాలలో ప్రసరింపజేసే భోగ భాగ్యాలను ఇచ్చే భోగి సంబురాలు ఆదివారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణాల నుండి సొంత గ్రామాలకు చేరుకొగా ఇండ్లల్లో కొత్తఅల్లుళ్ళు, కూతుళ్లుతో ఉమ్మడి కుటుంబంలా కళకళలాడాయి. తెల్లవారు జామునే మహిళలు నిద్రలేచి ఇంటి వాకిట్లో రంగు రంగులతో రంగవల్లులు వేసి ముంగిట వేసిన ముగ్గుల్లో గొబ్బెమ్మలు, వరి, సజ్జ, జొన్న, నవధాన్యాలు, రేగిపండ్లు, చిక్కుళ్ళు, పూలతో అలంకరించారు. విష్ణుమూర్తికి ప్రీతిపాత్రమైన రేగిపండ్లు, ముద్దబంతి పూలతో వేసిళ్ళతో తలంటు స్నానాలు ఆచరించి, కొత్తబట్టలు కట్టుకొని ఇంట్లో, తులసీపూదోటలో ప్రదక్షణలు చేస్తు భక్తిగా పూజాకార్యక్రమాలు ముగించుకున్నారు. ఇంటి ముంగిటకు డూడూ బసవన్నలు విన్యాసాలు, గంగిరెద్దులతో అమ్మ, అయ్యవారలకు దండాలు పెట్టమంటు ప్రదర్శనలతో వాడవాడలు సందడిచేశాయి. స్థానిక లక్ష్మీనారాయణ స్వామి, వెంకటేశ్వరస్వామి ఆలయాలలో స్వామివారలను దర్శించుకొని పూజలు నిర్వహించి, వైభవంగా నిర్వహించిన గోదారంగనాథుల కళ్యాణంలో పాల్గొని తిలకించారు. ఇంట్లో చేసిన పిండివంటకాలతో భోగిపర్వదినాన్ని సంబురంగా జరుపుకున్నారు.

## ఘనంగా అయోధ్యరాముని అక్షింతల వితరణ

మరిపెడ,జనవరి14,ప్రభాతవార్త

మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఆదివారం శ్రీరామ నామస్మరణతో ఈ నెల 22న చేపట్టనున్న శ్రీరాముడి నూతన విగ్రహ ప్రతిష్టాపన నేపథ్యంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అక్షింతలను ఇంటింటికి వితరణ చేశారు. శ్రీరాముని భజనలతో ఇంటింటికి తిరిగి అక్షింతలు వితరణ చేశారు.అయోధ్య రాముని విగ్రహ సమయంలో ప్రతి ఇంట్లో ఐదు దీపాలు వెలిగించి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందుపరిషత్ నాయకులు కుదురుపాక వేణు, అల్వాల రమేష్,చత్రపతి శివాజీ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ముగ్గుల పోటీలు

గార్ల, జనవరి14 ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినం, సిపిఐ మాజీ మండల కార్యదర్శి ఎల్లంకి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం మండల పరిధి రాంపురం గ్రామంలో సిపిఐపార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం నిర్వహించిన ముగ్గులపోటీలు విజయవంతమైనాయి. ఎస్సై ఎన్.జీనత్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, ముఖ్య అతిథులుగా పాల్గొని ముగ్గుల పోటీలను ప్రారంభించారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీ స్థానాలలో నిలిచిన నాగబోయిన సౌజన్య, మల్లోజు సాహితి, పసనూరి లోహిత,లకు మిక్సీ, రైస్‌కుక్కర్, పప్పుకుక్కర్, లను ఎస్సై జీనత్‌కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి,ల చేతుల మీదుగా అందించి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు క్షణం తీరకలేని ఉరుకులు పరుగుల జీవితంలో పండుగలు వాటి విశిష్టత, సంస్కృతి సంప్రదాయాలు కనమరుగై పోతున్నాయని సూచించారు. సంస్కృతి, సంప్రదాయాలు గుర్తుఎరగాలని భవిష్యత్ తరాలకు అందించాలని, పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలు గుర్తుంచుకునేట్లు, మహిళలలో సృజనాత్మకతను వెలికితీయుటకు గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులతో ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, మండల కార్యదర్శిని చిరుమర్తి వెంకటనర్సమ్మ, గ్రామ మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సాయం అందించడంలో సంతృప్తి

మహబూబాబాద్,జనవరి14,ప్రభాతవార్త

అత్యవసర పరిస్థితిలో ఉన్న పేదలకు సాయం అందించి ఆదుకోవడంలో ఆత్మ సంతృప్తి ఉందని దళితహిందుపరిషత్ కార్యనిర్వాహక్ గొరె చిట్టిబాబు అన్నారు. భోగి,సంక్రాంతి పర్వదినం సందర్భంగా డిహెచ్‌పి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనషుల్లో స్వార్థం పెరిగి ప్రేమానురాగాలు దూరం అవుతున్నాయని, సంస్కృతి, సాంప్రదాయాలకు, నాగరికతకు కుటంబ వ్యవస్థే మూలమన్నారు. రోజురోజుకు తగ్గిపోతున్న మానవీయ సంబందాలను కాపాడేందుకు అట్టడుగు వర్గాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందింపజేస్తూ డిహెచ్‌పి సామాజిక చైతన్య కార్యక్రమాల ద్వారా చేయూతనిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాగేంద్ర నాగేశ్వర్‌రావు, దళితహిందు పరిషత్ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి సుగుణ, పుచ్చకాయల ఉదయమ్మ, ఇసంపెల్లి సాయికుమార్, సేవ్యనాయక్, సాయిలమ్మ, ఉపేంద్రమ్మ, పూజిత, రమ్య పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు మాజీమంత్రి పరామర్శ

పెద్దవంగర,జనవరి 14,ప్రభాతవార్త



మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన ఉస్మానియా విద్యార్థి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శిబొచ్చుల సుధీర్‌కుమార్, తండ్రి చంద్రయ్య రోడ్డుప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేగ్రామంలో గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన మట్టిపల్లి నందు మరణించగా విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నవంగర గ్రామంలో పాకనాటి సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఆయన వెంట ఈదురు ఐలయ్య శ్రీరాం,పాకనాటి సునీల్‌రెడ్డి, సోమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అంక్షింతల పంపిణీ

ఇనుగుర్తి,జనవరి 14, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఆదివారం ఆయోధ్య ట్రస్టు నుండి వచ్చిన అంక్షింతలను గ్రామంలో వాడవాడలా తిరుగుతూ మేళ తాళాలతో ఇంటింటికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాయపు జమపాల్‌రెడ్డి,వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్, హరిప్రసాద్, తూల యాకయ్య,భూక్య భద్రమ్మ,లక్ష్మన్,బైరు రవి, యాదగిరి, మిత్తింటి బాలకృష్ణ,రమేష్,మద్దెల సుధాకర్,గండు రమేష్, బొలగాని యాకయ్య, సురేందర్‌రెడ్డి,బొమ్మెర సతీష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మచ్చర్ల అడవుల్లో మారుమ్రోగిన మల్లన్న నామస్మరణ





ప్రారంభమైన జాతర సందడి

**గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త**

మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మచ్చర్ల శివారు అటవీ ప్రాంతంలోని మల్లిఖార్జున స్వామి గుట్టపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న స్వామి వారి జాతర ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తొలిరోజు పూజలు, అభిషేకాలు, హోమాలతో జాతర ప్రాంగణం భక్తుల మల్లన్న నామస్మరణతో మారుమోగింది. సుమారు యాభైయేళ్లుగా మచ్చర్ల యాదవ కుటుంబాల ఆధ్వర్యంలో ఈ జాతర నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సంవత్సరం కూడా జాతర నిర్వహణలో భాగంగా తొలుత శనివారం రాత్రి గ్రామంలో గ్రామదేవతలకు జలాభిషేకాలు నిర్వహించిన భక్తులు ఆదివారం తెల్లవారుజాము నుండే జాతర నిర్వహించే మల్లిఖార్జునస్వామి గుట్టకు తరలివెళ్లేందుకు యాదవ కుటుంబాలు సిద్ధమయ్యాయి. గుట్టపై పూజా కార్యక్రమాలకు అవసరమైన సామాగ్రితో నింపిన వెదురు గంపలను బంతిపూలతో అలంకరించి 63 యాదవకుటుంబాలు పిల్లాపాపలతో డోలు నృత్యాలు, శివసత్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా గుట్టకు తరలివెళ్లారు. అక్కడ పురోహితులు వెంకటరమణ, రాజు బృందం ఆధ్వర్యంలో ఆలయంలో పుణ్యాహవచనం, గణపతిపూజ, రుద్రహోమం, రుద్రాభిషేకాలు నిర్వహించారు. యాదవ కుటుంబాలకు చెందిన 19 జంటలు ఈ పూజా కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. ఆదివారం సాయంత్రం వరకు ఈ వేడుక కొనసాగగా రాత్రి మైలలు తీసే కార్యక్రమం నిర్వహించారు. జాతర కమిటీ ప్రతినిధులు కాడెబోయిన నర్సయ్య, ఆవుల రాములుతో పాటు గజ్జి వెంకటేష్, జక్కుల ఉప్పయ్య, చింగరబోయిన ఐలయ్య, గజ్జి మల్లయ్య, చిన్నమల్లయ్య, గుండెబోయిన యాకయ్య, మల్లేష్, మహేష్‌ల ఆధ్వర్యంలో ఆదివారం జాతర ప్రారంభ వేడుకలను నిర్వహించారు. ఇదిలా ఉండగా గుట్టపై సోమవారం మల్లిఖార్జునస్వామి, మేడలమ్మ, కేతమ్మల కళ్యాణోత్స వేడుక నిర్వహించనున్నారు.

# వట్టెవాగు జాతర స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐలు



**గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త**

మేడారం మినీ జాతర జరిగే మండలంలోని వట్టెవాగు జాతర ప్రాంతాన్ని గూడూరు ఎస్ఐలు రాణాప్రతాప్, ప్రవళికలు ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా జాతర కమిటీ, పూజారుల కమిటీ ప్రతినిధులతో మాట్లాడారు. వచ్చే నెల 21 నుండి పెద్దమేడారం జాతర తేదీల్లోనే వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ జాతర కూడా జరుగుతుంది. గూడూరు-మహబూబాబాద్ జాతీయ రహదారిపై వట్టెవాగు వద్ద నిర్వహించే ఈ జాతరకు పెద్దెత్తున భక్తులు తరలివచ్చి వనదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. గత పది సంవత్సరాలుగా జాతర క్రమంగా అభివృద్ధి చెందుతూ వస్తున్నది. కాగా ఈ సంవత్సరం కూడా భారీ స్థాయిలో చింతలగట్టు వట్టెవాగు మినీ మేడారం జాతరకు భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పోలీసులు భద్రతా చర్యలపై ధృష్టి సారించారు. ఈ క్రమంలో ఆదివారం జాతర నిర్వహణ ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్ఐలు జాతర నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. జాతర ప్రాంగణాన్ని ఆనుకొని ప్రవహించే వట్టెవాగు వద్ద ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా వాగు వెంట కంచె వేయాలని సూచించారు. దేవతల గద్దెల వద్ద దర్శనం కొరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా భక్తులు తమ వాహనాలను పార్క్ చేసేందుకు కూడా రెండు మూడు ప్రాంతాలను పరిశీలించి వాహనాలన్నీ అక్కడే నిలిపే విధంగా చూడాలని ఎస్ఐలు సూచించారని జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య తెలిపారు. పూజారుల కమిటీ అధ్యక్షుడు దారం సిద్దుతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# యువత ఉజ్వల భవిశ్యత్తుకు క్రీడలు దోహదం



**గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త**

యువకుల ఉజ్వల భవిశ్యత్తుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ ఎల్ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఎండి లింగాల రాధాసుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మదనాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లింగాల పద్మ, వెంకట్‌రెడ్డిల స్మారకార్థం అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12 నుండి మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో రాణించడం ద్వారా యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. గ్రామీణస్థాయి క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట వేసి గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలని, తద్వారా వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించే విధంగా చూడాలని కోరారు. క్రీడోత్సవాలలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, షటిల్, క్రికెట్, చెస్, క్యారమ్స్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఆదివారం బహుమతులు అందజేసారు. నగదు పురస్కారంతో పాటు షీల్డులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ ఎక్కటి వాసుదేవరెడ్డి, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బొక్కల ఆరోగ్యం, లింగాల యాదవరెడ్డి, గోద వాల్య, మోహన్, మాలతి, బాలాజి, యువజన సంఘం ప్రతినిధులు శ్రీను, వెంకన్న, అజయ్, కరుణాకర్, కృష్ణ, మహేందర్, నరేష్, విష్ణు, సాయి, వెంకటేష్, స్వామి, రాజు పాల్గొన్నారు.

# గూడూరులో భోగి సంబురాలు



**గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త**

సంక్రాతి పండుగ వేడుకల్లో భాగంగా ఆదివారం పట్టణంలో భోగి సంబురాలు జరుపుకున్నారు. ఆరోజు తెల్లవారుజామున్నే పట్టణంలోని పలు ప్రాంతాల్లో భోగి మంటలు వేసి పండుగ సాంప్రదాయాన్ని పాటించారు. ఇళ్ల ప్రాంగణాల్లో, రోడ్లపైన ఈ భోగి మంటలు ఏర్పాటు చేసి చిన్నా పెద్ద అందరు సంబురాలు జరుపుకున్నారు. అనంతరం రేగిపండ్లు వేసిన నీటితో స్నానాలాచరించి నూతన వస్త్రాలను ధరించి ఆలయాలకు వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు. పండుగ వేళ పిండివంటలను ఆరగించారు.




## కమనీయం.. గోదారంగనాథుల కళ్యాణం



**గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త**

పవిత్ర ధనుర్మాసోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో గోదారంగనాథుల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. మార్గశిరమాసం ప్రవేశించిన తర్వాత గతనెల 17 నుండి మార్గళి ప్రారంభం కాగా నెల రోజుల పాటు గోదాదేవి తిరుప్పావాయి పఠనతో పూజలు నిర్వహించిన భక్తులు ఆదివారం జరిగన గోదా కళ్యాణంలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. భోగి పండుగ రోజే గోదా కళ్యాణం కూడా నిర్వహించడంతో ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఆలయ అర్చకులు వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో గోదా రంగనాథుల కళ్యాణవేడుక కమనీయంగా జరిగింది. కళ్యాణోత్సవం తర్వాత భక్తులకు తీర్థప్రసాద వితరణ చేసారు.

## రోడ్డు ప్రమాద భాధితుడికి ఆర్థికసాయం



**గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స తీసుకుంటున్న మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన డొనికెల శ్రీనివాస్‌కు యూత్‌కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆర్థికసాయమందించారు. ఈమేరకు ఆదివారం శ్రీనివాస్‌ను పరామర్శించిన సతీష్‌గౌడ్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3వేల ఆర్థికసాయమందించారు. వైద్యం పూర్తయి కోలుకున్న తర్వాత సిఎం సహాయనిధి నుండి కూడా ఆర్థికసాయమందించేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాస్, ఆర్ఎంపి భూపతి శ్రీనివాస్, కారింగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ తండాలో ఉచిత వైద్యశిబిరం

**కేసముద్రం, జనవరి 14, ప్రభాతవార్త**

కేసముద్రం సబ్‌స్టేషన్‌తండాలో దత్త హ్యూమన్ సర్వీసెస్, దత్త భక్తుల సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తండాలోని గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ సావమీజీ 47వ జన్మదినం పురస్కరించుకొని నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, పండ్లు ఉచితంగా పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కేసముద్రం ఎస్ఐ వంశీధర్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాల నిర్వహణ ఎంతో మందికి స్పూర్తినిస్తుం దన్నారు. సర్పంచ్ వెంకన్న, డాక్టర్ కె చంద్రవేఖర్, ఉప్పుల ఏకాంతం, కొప్పుల శంకర్, వంశీ, విజయ్‌కుమార్, శ్రీను, వీరన్న, సోమేశ్వర్, వెంకటేష్, గణేష్, విశ్వేశ్వర్, భాస్కర్, సురేందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఆదర్శ విద్యార్థిని అభినందించిన మంత్రి శ్రీధర్‌బాబు

**-ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపిక పట్ల హర్షం**

కాటారం, జనవరి 14, ప్రభాతవార్త

ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అద్నాన్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 17నుంచి 20వ తేదీ వరకు హర్యానాలోని ఫరీదాబాద్‌లో జరిగే ఇండిమా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆదర్శ స్కూల్ విద్యార్థి అద్నాన్ ఎంపిక పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని ప్రోత్సహించిన ఆదర్శ స్కూల్ ఛైర్మన్ కరుణాకర్ రావు, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, గైడ్ టీచర్‌లు మడక మధు, ప్రభాకర్ రెడ్డి, బిపి రావు, విద్యార్థిని తల్లిదండ్రులను అభినందించారు. సైన్స్ ఫెస్టివల్‌కు జాతీయ, అంతర్జాతీయ ఇన్నోవేటర్లు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు హాజరవుతారని, వీరు విద్యార్థులకు కొత్త ఆవిష్కరణలు, పరిశోధనాంశాల పట్ల మరింత అవగాహన కల్పిస్తారని పాఠశాల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, గైడ్ టీచర్ మడక మధులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, విద్యార్థి తండ్రి అమీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మేడారంలో ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు

**-భక్తులకు నిరంతరం వైద్యం అందే విధంగా పనులు**

**-జాతరలో ఈ వైద్యశిభిరాన్ని విస్తృతం చేస్తాం**

**-వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి వైద్యం చేస్తారు**

**-శిబిరాన్ని ప్రారంభించిన ఐటిడిఏ పీవో అంకిత్**

మేడారం, ప్రభాతవార్త :

మహాజాతరకు ముందస్తుగానే భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో భక్తులకు వైద్యం చేసేందుకు వైద్యశిభిరాలను కళ్యాణ మండపంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ దీనిని ప్రారంభించారు. జిల్లా వైద్యులు అలెం అప్పయ్య, స్థానిక సర్పంచ్ చిడెం బాబురావు అధ్యక్షతన ఈ వైద్యశిభిరం ఆదివారం ప్రారం భించారు. ఈ సందర్భంగా పీవో మాటాడుతూ .. జాతరకు వచ్చే పొరుగు రాష్ట్రాలు, పొరుగు దేశాల భక్తులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భక్తులు జాతరలో భక్తులకు వైద్యం అందించుటకు ఈ శిబిరం ఎంతగానో దోహద పడుతుంది. ఈ సారి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. ప్రమాదవ శాత్తు గాయ పడిన గర్భిణీ మహిళలు అస్వస్థతకు గురైన వారందరికి కళ్యాణ మండపంలో వైద్యశిభిరాన్ని ఆశ్ర యించాలని అన్నారు. పర్యవేక్షణలో జిల్లా వైద్యులు ఉంటారని, ఇంకా ఏమైనా అత్యవసర సేవలు అందుబాటులో ఉంచుతారు. భక్తులు దర్శ నానికి వచ్చే వ్యాపారులు, ఉద్యో గులు, విద్యార్థులు, ఈ శిభిరాన్ని సందర్శించి వైద్యం పొందవచ్చునని అన్నారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారులు మలేరియా అధి కారులు, సిబ్బంది, స్టాఫ్ అందుబాటులో ఉంటారు. మలేరియా అదికారులు డీఎంవో సంజీ వయ్య, మలేరియా సూపర్‌వైజర్ ఖలీల్ అహ్మద్, హెల్త్ అసిస్టెంట్ చేల తిరుపతి, మొగిళ్ళపల్లి ముత్తయ్య, మేడ అనిల్, నాయక్, తాద్వాయి, కాటాపురం, కొడిశెల ఆసుపత్రుల వైద్యులు ఉన్నారు.





# శివమెత్తిన మల్లన్న క్షేత్రం

**మొదటి పేజి తరువాయి :**

శివనామ స్మర ణతో శివసత్తులు పూనక ం భక్తిపా రవశ్యంతో భక్తి భావాన్ని చాటారు. శివసత్తుల పూనకాలు.. డప్పుచప్పుళ్లు.. డమరుక నాదా లతో ఆలయ ప్రాంగణ మంతా మార్మోగింది. శివసత్తుల విన్యా సాలు, నృత్యాలు అలరించాయి. మొక్కులు తీర్చేందుకు భక్తులు, ఒగ్గు పూజారుల డమరుకాల హోరు.. టెంకాయ బంధనాలు.. భక్తులు బోనాలు చేసి ఎల్లమ్మ తల్లికి, మల్లికార్జునస్వామికి భక్తిశ్ర ద్దలతో నైవేద్యం సమర్పించారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి మల్లన్నను స్తుతించారు. బోనాలపై దీపాలు వెలుగించి భక్తిపార్వశ్యంతో శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. క్యూలైన్లలో భక్తులు బా రులు తీరారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో స్వామివారి దర్శనానికి సుమారు 2గంటల సమయం పట్టింది. భక్తులు ఆలయ ప్రాంగణంతో పాటు పరిస రాల్లోని వ్యవసాయ భూముల్లో విడిది చేశారు. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు కలుగ కుండా పోలీసులు భారీ బందోబస్తు కల్పించారు. భక్తులకు ఇబ్బందులు తలేత్తకుండా ఆలయ అధి కారులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.







**స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు...**

స్వామివారిని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ లు బసా వ్రాజు సారయ్య, బండా ప్రకాష్, జడ్పీ ఛైర్మన్ సుదీర్ కుమార్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్య క్షుడు అరూరి రమేష్, డిసిసిబి ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి, రాష్ట్ర నాయకులు నాగుర్ల వెంకన్న, మాజీ కుడా ఛైర్మన్ మర్రి యాదవరెడ్డిలు దర్శించుకోగా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు ఆలయ సంప్ర దాయం ప్రకారం స్వాగతం పలికి పూజలు చేయించారు. స్వామివారిని దర్శించుకున్నాక తీర్థప్ర సాదాలు అందజేసి శేషవస్త్రాలతో సత్క రించారు. ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



**స్వామివారికి ప్రత్యేక పూజలు...**

మల్లికార్జునస్వామి ఆలయంలో భోగి ఉత్సవ పూజ లను అర ్చకులు ఘనంగా నిర్వ హించారు. ఈ మేరకు అర్చకులు పాతర్ల పాటి రవీందర్‌రావు, శ్రీనివాస్, మధుకర్‌శర్మ, నరేష్‌శర్మ ఆధ్వర్యంలో శైవాగమ పద్ధతిలో తెల్లవారుజామున విఘ్నేశ్వ రపూజ, పుణ్యాహవా చనము, మహాన్యాపూర్వక, ఏకాదశ రుద్రాభిషేకము మహా నివేదన నీరాజన మంత్ర పుష్పము నిర్వహించారు. స్వామి వారికి, దేవేరులకు పట్టువస్త్రాలు ధరిం పజేసి ఆభరణాలతో అలంకరించారు. కాగా నేడు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నారు. రాత్రి స్వామివారి రథోత్సవం జరుగుతుందని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ప్రభబండ్ల ప్రదక్షణ ఉంటుందని తెలిపారు. సంక్రాంతి పర్వ దినంతో వేలాది మంది భక్తులు తరలిరానున్నారు.


## వీరభద్రుడికి మొక్కులు తీర్చుకున్న బండి

**-మంత్రి పొన్నంకు కేటీఆర్ వలే పొగరెక్కువ**

**-ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షల మంజూరు చేస్తా: ఎంపీ బండి**

భీమదేవరపల్లి ప్రభాతవార్త:





వీరభద్ర బ్రహ్మోత్సవాలలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ హుస్నాబాద్ బీజేపీ ఇన్చార్జ్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి వీరభద్రుని దర్శించుకున్నారు. ఆదివారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వీరభద్రునికి మొక్కులు అప్పజెప్పి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకుడు మాజీ మంత్రి కేటీఆర్ వలే మంత్రి పొన్నంకు పొగరెక్కువ అని మాటలే కాని అభివృద్ధిపై ధ్యాస లేని నాయకులు అని అగ్రహించారు. ఆలయ అభివృద్ధికి ఐదు నుంచి పది లక్షల వరకు కేంద్రం నిధుల నుండి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కిషన్ రావు ఎంపీ బండి సంజయ్‌కి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కొండా సురేఖ

**మొదటి పేజి తరువాయి :**



ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపా లని తెలుగు ప్రజలంతా సుఖ శాంతులతో జీవించాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు చాన్నాళ్ల తర్వాత స్వేచ్చ, స్వాతంత్ర్యాలు వచ్చాయని రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చిన తర్వాత మొదటి సంక్రాంతి పండుగను అందరు ఆనందోత్స వాల మధ్య జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. అందరి సంక్షేమం, అభివృద్ధి కోరుకుంటున్న ప్రభుత్వానికి, దేవుడితో పాటు ప్రకృతి కూడా అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలా, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దేవుడు దీవించాలని సంక్రాంతి పండుగ సందర్భంగా కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

రేగొండ, జనవరి 14, ప్రభాతవార్త



భోగి పర్వదినాన్ని పురస్క రించుకొని శ్రీ కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామిని భూ పాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకు నకన ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యేకు స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణంలో క్యాతం ఐలయ్య వసంత దంపతులు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. అన్నదానం చేయడం మంచిదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ ఆర్ విద్యాసంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, సర్పంచ్ పబ్బ శ్రీనివాస్, ఎంపిటీసీ ఎర్రబెల్లి రవీందర్ రావు, ఆలయ ఛైర్మన్ మాదాడి అనిత–కరుణాకర్ రెడ్డి, టిపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ నాయకులు గుటోజు కిష్టయ్య, ముల్కనూర్ భిక్షపతి, ఇప్పకాయల నరసయ్య, పట్టెం శంకర్, బండారి దేవేందర్, బోయిని వినోద్, గండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.